VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం A 193

విశాలాంధ్ర

సంపుటి 6 ★ విజయవాడ సోమవారం ఆషాఢం 3 1879 [జూన్ 24 1957] ★ సంచిక 83

కైరోలో కృష్ణమీనన్

కైరో, జూన్ 23
భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్, భారత దేశంనుంచి లండన్ వెడుతూ నేడు కైరో చేరారు. ఆయన ఇక్కడ ఈజిప్ట్ అధ్యక్షుడు నాజర్‌తో సంభాషణలు జరుపుతారు

కృష్ణాపుష్కర ఎగ్జిబిషన్ హాలులో
24-6-57 సా॥ గం 6-45 కు సోమవారం
ఆంధ్ర నాట్యకళాసమితి, తెనాలివారిచే
శ్రీ వెంకటేశ్వర మహోత్సవం
టిక్కెట్ ఒక రూపాయి మాత్రం
ప్రతిరోజూ టెలివిజన్ డెకొస్లొవేకియా వరెటీ ఎగ్జిబిషన్
యితర వినోద కార్యక్రమాలు వగైరా వుండును
29, 30 తేదీలలో ప్రముఖ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ నాట్యాచార్యులు గోపినాథ్, తంగమణి బృందంచే నృత్యాలు

విజయవాడ, గుంటూరుల్లో మరో 6 నెలలు స్పెషల్ ఆఫీసర్ల పాలన

పరిస్థితులింకా చక్కబడలేదని సాకు చూపెడుతూ ఆంధ్ర ప్రభుత్వం గజెట్ ప్రకటన

ఆదాయం అభివృద్ధిచెందినా పరిపాలన బాగుపడలేదట

హైద్రాబాద్, జూన్ 22

విజయవాడ, గుంటూరు మునిసిపాలిటీలలో స్పెషల్ ఆఫీసర్ల పదవీకాల పరిమితిని ఆంధ్ర ప్రభుత్వం మరో 6 మాసాలు పొడిగించింది.

ఈ రెండు మునిసిపాలిటీల పరిపాలన అసంతృప్తికరంగా వుందని చెప్పి గత సంవత్సరం జూన్ 22 వ తేదీన వీటిని రద్దుచేశారు. ఒక సంవత్సరంపాటు ఇవి స్పెషల్ ఆఫీసర్ల పరిపాలనలో వుంటాయన్నారు.

విజయవాడ, గుంటూరు మునిసిపాలిటీల పునర్నిర్మాణ సమస్యను ప్రభుత్వం పరిశీలించిందనీ, రద్దుకాలంలో మునిసిపాలిటీల ఆదాయం తగునిధంగా అభివృద్ధి చెందినప్పటికీ పరిపాలన మామూలు స్థితికి చేరుకోలేదని నేడిక్కడ వెలువడ్డ అసాధారణ గజెట్‌లో పేర్కొన్నారు.

అందువల్ల మునిసిపాలిటీల రద్దును మరో ఆరు నెలలు పొడిగించడానికి నిశ్చయించామన్నారు కొనకటిమునిసిపల్ కౌన్సిళ్ళు చేసినట్లుగా స్పెషల్ ఆఫీసర్లు ఈ ఆరు నెలలోను సరిదిద్దగలరన్నారు.

గ్రామ సేవకులుగా మాజీ సైనికులు

గ్వాలియర్, జూన్ 22

ద్వితీయ పంచవర్ష ప్రణాళికక్రింద ఉద్యోగావకాశాలను అధికంచేసే నిమిత్తం మాజీసైనికులను గ్రామ సేవకులుగా తర్ఫీదుచేయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకు ఒక పథకాన్ని కూడ రూపొందించినట్లు నేడిక్కడ అధికారశాఖ తెలిపింది.

స్వయం పోషణం, పశుపోషణపై శ్రద్ధ వహించుటలో వుండే ప్రాధాన్యం కలిగిన మాజీసైనికులకు ఈ పథకంక్రింద తర్ఫీదు ఇప్పించి, గ్రామసేవకులుగా నియమిస్తారు

కర్నూల్, నంద్యాల స్కూళ్లు మూసివేత

కర్నూలు, జూన్ 22

కర్నూలు, నంద్యాలలోవున్న స్కూళ్ళన్నీ పది రోజులవరకు మూసివేయాలని అధికారులు నిశ్చయించారు. అయితే కర్నూలులోవున్న ఉస్మానియా కాలేజీకి ఈ నిర్ణయం వర్తించదు

జిల్లా అంతటా ఫ్లూవ్యాధి తీవ్రంగా వున్నట్లు ఇక్కడికి వార్తలుఅందాయి

ఆర్థిక విచారణ సంఘ నివేదిక

మద్రాసు, జూన్ 22

ఆర్థిక విచారణ సంఘ నివేదిక ఆగస్టు 10 వ తేదీన కేంద్ర ప్రభుత్వానికి సమర్పించబడుతుందని సంఘాధ్యక్షుడు శ్రీ టి. సంతానం నేడిక్కడ తెలియజేశారు

ఇతర సభ్యులలో కలసి శ్రీ సంతానం ఢిల్లీనుండి నేటి మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. వీరు తిరువనంతపురం వెళ్ళుతారు

యావత్ ప్రపంచాన్నీ ఆకర్షించిన కేరళ

ప్రపంచ శాంతి సమితి సభ్యుడు డాక్టర్ హిరానో అభిభాషణ

['విశాలాంధ్ర' విలేఖరి]

తిరువనంతపురం, జూన్ 22

కొత్తప్రయోగం అమలు జరుగుతున్న కేరళవైపు యావత్ప్రపంచమూ చూస్తున్నదని ప్రపంచశాంతి సమితి సభ్యుడూ, జపాన్ ప్రతినిధి వర్గనాయకుడూ అయిన డాక్టరు హిరానో నేడిక్కడ అన్నారు

జపాన్ ప్రతినిధివర్గంలో పలువురు సభ్యులు వున్నారు కొలంబోలో జరిగిన ప్రపంచ శాంతిమహాసభకు వీరు హాజరయ్యారు. మహాసభ అనంతరం వీరు భారతదేశంలో పర్యటిస్తున్నారు.

ఈ సందర్భంలోఇక్కడ మస్కాట్ హోటల్‌లో ఒక సభ ఏర్పాటు చేయబడింది డాక్టరు హిరానో ఉపన్యసిస్తూ ఇలా అన్నారు

కొత్త ప్రయోగం అమలుజరుగుతున్న కేరళవైపు యావత్ప్రపంచమూ చూస్తున్నది. సామాన్య ప్రజల పరిస్థితులను బాగుపరిచడానికి కేరళ ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను జపాన్ ప్రజలు శ్రద్ధ వహిస్తున్నారు. శాంతి కోసం భారతదేశం నడుపుతున్న పోరాటాన్ని జపాన్‌ప్రజలు చూస్తున్నారు శాంతి పోరాటానికి పంచశీల అనే మహాస్త్రాన్ని ప్రసాదించిన నెహ్రూకు ఇవే జాతీయాభినందనలు

ముఖ్యమంత్రి ప్రసంగం

కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ సభికుల తరఫున అతిథులకు స్వాగతం చెప్పారు ఆయన తన ప్రసంగంలో జపానీయులకు, కేరళీయులకు చాలా విషయాలలో సామ్యం వుందన్నారు. జపాన్, కేరళ ఇవి రెండూ జనసమృద్ధమైన ప్రదేశాలు. ఈ ఉభయ ప్రాంతాలలోను జనాభా దట్టమై ఎక్కువ దేశాన్ని పారిశ్రామికరంగం చేయడం ద్వారా జపాన్ తమ సమస్యను పరిష్కరించింది. అయితే అలా చేసేటప్పుడు సామ్రాజ్యవాదులను తీవ్రంగా ప్రతిఘటించవలసివచ్చింది వారినిసామ్రాజ్యవాదులు ఎన్నో బాధలకుగురిచేశారు వాటిని తలచుకొంటే భయంకలుగుతుంది జపాన్ ప్రజలను మేము హృదయపూర్వకంగా అభినందిస్తున్నాం ముందడుగు వేయడానికి వారు మమ్మల్ని ఉత్సాహపరుస్తున్నారు కేరళనే కాకుండా యావద్భారతదేశాన్ని, భారత ప్రభుత్వాన్ని దృష్టిలో పెట్టుకొని నేను ఈ మాటలు అంటున్నాను. మా ప్రధానమంత్రి పండిత నెహ్రూ సమర్థవంతమైన నాయకత్వం క్రింద ప్రపంచ శాంతికోసం భారతదేశం తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నది. జపాన్ మంత్రుల సందర్శనంవల్ల జపాన్ భారతదేశాల మధ్య మైత్రి దృఢతరం కాగలదు వారు ఇక్కడ వుండినన్ని రోజులు సుఖంగా వుండగలరని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు

జపాన్ ప్రతినిధివర్గంలో తక్కిన సభ్యుల పేర్లు ఇవి ప్రొఫెసర్ సకజాటో, ఒబ్కాకుర (మాజీమంత్రి) ఒకాడా (పార్లమెంటు సభ్యుడు).

సభకు డాక్టరు వి. భాస్కరన్ నాయర్, న్యాయశాఖా మంత్రి శ్రీ కృష్ణయ్యర్, డాక్టరు సి. ఓ. కరుణాకరన్ ప్రభృతులు హాజరయ్యారు

కేరళ శాంతిసంఘానికి కానుకలు

సభాంతంలో జపాన్ మిత్రులు కేరళ శాంతి సంఘానికి కొన్ని బహుమతులు ఇచ్చారు శ్రీ ఎన్. వి. పాట్టెక్కాట్ కేరళ శాంతి సంఘం తరఫున వాటిని స్వీకరించారు. ప్రతినిధివర్గం రేపు బొంబాయికి బయలుదేరుతారు.

పాకిస్తాన్‌లో ప్రభుత్వపత్రాల చోరీ

కరాచీ, జూన్ 22

పాకిస్తాన్ మాజీ ప్రధాని లియాకతలీ హత్యకు సంబంధించిన ఫైళ్లను, ప్రభుత్వోద్యోగులకు సంబంధంవున్న అంతర్జాతీయ దొంగ వ్యాపారానికి చెందిన ఫైళ్లను పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ గృహం నుంచి ఎవరో తస్కరించారు

రించారు ఆ సమయంలో ఇన్‌స్పెక్టర్ జనరల్ లాహోరులో వున్నారు.

అయితే ఫైళ్లను దొంగిలించినవారు అదేగదిలో వున్న వెండి బంగారాలను ముట్టుకోలేదు

పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ గృహంలో ఇది మూడవచోరీ లాంగడ విదేశమారకం కేసు సంబంధించిన ఫైళ్ళను, డాక్యుమెంట్లను ఎవరో తస్కరించారు

కామన్వెల్తులోనే వుంటాం - నెహ్రూ

ఆస్లో, జూన్ 21

"మేము కామన్వెల్తులో వున్నాం. ఇకముందుకూడా వుండటానికి నిశ్చయించుకున్నాం" అని ప్రధాని నెహ్రూ నేడిక్కడ పత్రికాగోష్ఠిలో తెలియజేశారు.

పశ్చిమాసియాప్రాంతంలో ఇతర రాజ్యాల జోక్యం అనుచితం

శాంతి నెలకొనడానికి అనుసరించదగు మార్గాల గురించి శ్రీ నెహ్రూ వివరణ

ఆస్లో, జూన్ 22

పశ్చిమాసియా ప్రాంతాన్ని ఇతర రాజ్యాలు కొంతకాలంపాటు శాంతిగా మననిస్తే, మామూలు పరిస్థితులు నెలకొనడానికి దోహదం కలగవచ్చునని భారత ప్రధాని నెహ్రూ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో పేర్కొన్నారు.

పశ్చిమాసియాలో భూసంస్కరణలు అమలుజరిగిన దేశం ఈజిప్టు ఒక్కటేనని, ఆ ప్రాంతంలో ఇతర దేశంలోనూ భూసంస్కరణలు అమలుజరిగినట్లు లేదని నెహ్రూ చెప్పారు పశ్చిమాసియా రాజ్యాలలో చాలమంది ప్రజాదరణ పొందినవారని చెప్పడానికి లేదన్నారు

కాశ్మీర్ సమస్యను గురించి మాట్లాడుతూ, ఆ సమస్యకు పరిష్కారాన్ని నియమించాలనే సూచనకు తాము అంగీకరించలేమన్నారు ఏ దేశంగాని తన భూభాగానికి పరిష్కారాన్ని అంగీకరించదన్నారు పాకిస్తాన్ ముందు కాశ్మీర్‌పై దురాక్రమణను అంతం చేయాలని, ఐరాస ఎనిమిదేళ్ళక్రితం నిర్ణయించింది కాని ఆదురాక్రమణ ఇంకా కొనసాగుతూనేవుంది. ఈ విషయాన్ని విస్మరించి భారతదేశానికి ఆదేశాలివ్వడం అక్కర్యకరం అని అన్నారు.

కాశ్మీర్ సమస్య

కాశ్మీర్ అసలు భూభాగానికి సంబంధించిన సమస్యకాదు పాకిస్తాన్ మతతత్వధోరణిని అవలంబిస్తుండగా, భారతదేశం లౌకిక విధానాన్ని అనుసరిస్తున్నది. ఇండియాలో 4 కోట్ల ముస్లిములున్నారు. క్రైస్తవ మతం యూరప్‌కి రాకముందే ఇండియాకు వచ్చింది. కనుక దేశాన్ని మత ప్రాతిపదికపై విభజించే సిద్ధాంతాన్ని అంగీకరిస్తే మా వ్యవస్థ కూలిపోతుంది అందుకు మేము సిద్ధంగా లేము మేము లౌకిక రాజ్యంగానే వుండదలిచాం అని భారత ప్రధాని స్పష్టంచేశారు.

యూరపియన్ ఉమ్మడిమార్కెట్ పట్ల భారతదేశ విధానాన్ని నెహ్రూ వివరిస్తూ, యూరప్ దేశాలమధ్య సన్నిహిత వ్యాపార సంబంధాలు అభివృద్ధిచెందడం సహజమన్నారు. అయితే ఇందులో మరికొన్ని అవాంఛనీయ విషయాలు కూడా వున్నవి, కొన్ని యూరపియన్ దేశాలకు వలసలున్నవి. ఈ ఉమ్మడి మార్కెట్ ప్రభావం, కలసదేశాల స్వాతంత్ర్యపోరాటంపై పడవచ్చు. ఉమ్మడి మార్కెట్ కారణం చేతులు కలిపే యూరపియన్ దేశాలు ఈ వలసదేశాల స్వాతంత్ర్య పోరాటానికి అడ్డురావచ్చు. అది మంచిదికాదు.

మరొక విషయం, ఆర్థిక సహకారం మంచిదే అయినప్పటికీ, అది సైనిక దృష్టిధంలో భాగం అయినట్లయితే, అందువల్ల సత్ఫలితాలు దేశాల రవు ప్రపంచంలో చాలా భ్రాంతులలో ఆర్థిక సహాయానికి సైనికరంగు తగులుతోంది. అందువల్ల చాలా చిక్కులు కలుగుతున్నాయి. వీటన్నింటిపై యురోపియన్ మార్కెట్ ప్రభావం ఏరీతిలో వుంటుందో కాకు సరిగా తెలియదు వీటన్నిటినీ గుర్తించాలని మాత్రమే చెబుతున్నాను

అణ్వస్త్రాల పంపకం

ఇతర దేశాలకు అమెరికా అణు ఆయుధాలను సరఫరా చేయడానికి నిశ్చయించింది దీనిపై మీ అభిప్రాయమేమిటి అని అడ్గగా నెహ్రూ ఇలా చెప్పారు

"ఈ అణ్వాయుధాలను ప్రపంచమంతటా పంచుతుంటే, సంక్షుణలకు, హింసాకాండకు బీజాలు వేయడమేనన్నమాట పెద్దదేశాలవద్ద ఈ ఆయుధాలు వుండటమే అవాంఛనీయం. అయితే పెద్దదేశాలు కొంత బాధ్యతతో ప్రవర్తించవచ్చు. ఇతరదేశాలన్నిటికీ వీటిని పంచితే అవి ఎలా ప్రవర్తిస్తాయో తెలియదు.

(మిగతా 4 వ పేజీలో)

కేరళ ప్రభుత్వ పారిశ్రామిక విధానం

అధికార ప్రకటన

తిరువనంతపురం, జూన్ 22

భారతప్రభుత్వం లోగడ ప్రకటించిన పారిశ్రామిక విధానంలో పేర్కొన్న 'ఎ' 'బి' తరగతుల పరిశ్రమలను మినహా, మిగతా పారిశ్రామికసంస్థలను వేటినీ జాతీయం చేయబోమని హామీనిస్తూ కేరళరాష్ట్రప్రభుత్వం నేడొక అధికారప్రకటన జారీచేసింది.

"కేరళ ప్రభుత్వ పారిశ్రామిక విధానం" అనే కరపత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ వేళ ప్రకటించింది.

అయితే పారిశ్రామిక సంస్థలలో పనిచేసే ఉద్యోగులకు తగిన జీవన స్థితి గతులను కల్పించే విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన విధానాలను కనుక యజమానులు బుద్ధిపూర్వకంగా, అదేపనిగా ఉల్లంఘిస్తున్న పక్షంలో, 'ఎ' 'బి' తరగతులలో చేరని పరిశ్రమలను కూడా జాతీయం చేయుటానికి వెనుదీయబోమని ఆ ప్రకటనలో వివరించారు.

రాష్ట్రమంతటా రోడ్డు రవాణాను క్రమేణా జాతీయం చేస్తామని లోగడనే కేరళ ప్రభుత్వం ప్రకటించిన విషయాన్ని అందులో పేర్కొన్నారు.

జాతీయం చేయబడిన పరిశ్రమలకు న్యాయమైన నష్టపరిహారం చెల్లిస్తామని హామీ యిచ్చారు

కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో విదేశీయుల తోటలను జాతీయం చేసినప్పుడు కూడా న్యాయమైన నష్ట పరిహారం చెల్లిస్తామన్నారు

"కేరళరాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడుటానికి సంసిద్ధతను వ్యక్తంచేసిన పెట్టుబడిదారులందరికీ ప్రభుత్వం పూర్తిసహకారాన్ని అందచేస్తుంది.

పరిశ్రమలను స్థాపించటంలోను, వాటిని నిర్వహించటంలోనుప్రభుత్వం పారిశ్రామికాధిపతులకు అన్నివిధాల చేయూత నిస్తుంది పెట్టుబడిదారులకు సరళమైనలాభాలు లభించేటట్లుగా ప్రభుత్వ పన్నులవిధానం వుంటుంది" అని తెలియజేశారు

"యజమానులకు, పనివారికి మధ్య సామరస్యపూర్వకమైన సంబంధాలు నెలకొల్పటానికి కృషిచేస్తాం పనివారికి సరళమైన వేతనాలు, అలవెన్సులు, బోనసులు గిట్టుబాటు అయ్యేవిధంగా దీర్ఘకాల ఉమ్మడి ఒప్పందాలను ప్రోత్సహిస్తాము న్నారు. కార్మికుల న్యాయమైన కోర్కెలను యజమానులు అంగీకరిస్తే, దీర్ఘకాల ఉమ్మడిఒప్పందాలు ఇటు కార్మికులకు, అటు యజమానులకుకూడా లాభదాయకమేనన్న విషయాన్ని ఉభయులు గుర్తించాలి. ఉభయ పక్షాల యిష్టపూర్వకమైన సహకారం ద్వారా మాత్రమే పారిశ్రామిక శాంతి నెలకొల్పటం సాధ్యమన్న సంగతిని ప్రభుత్వం గుర్తించింది"

"వ్యక్తిగత పెట్టుబడిదారులకు ఆర్థిక సహాయం లభించేటట్లు రాష్ట్ర ప్రభుత్వం కాయకల్పులా పాటుబడుతుంది ముడిసరుకుల సరఫరా విషయంలోనూ, ఇతర ఉత్పత్తిపరికరాల సరఫరా విషయంలోను పెట్టుబడిదారులకు రాష్ట్రప్రభుత్వం పూర్తిసహకారాన్నిస్తుంది. రాష్ట్రంలోని పరిశ్రమలలో తయారయ్యే వస్తువులకు మార్కెట్లు సంపాదించటానికి కూడా ప్రభుత్వం పాటుపడుతుంది.

"ట్రేడ్ యూనియన్లను యజమానులు గుర్తించేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది కార్మికులకు యజమానులకు మధ్య మనస్పర్థలు తలెత్తకుండా నివారించటానికి అన్ని

(మిగతా 4 వ పేజీలో)

విజయవాడలో ఫ్లూ వ్యాధి తగ్గుముఖం

పుష్కర యాత్రికులపై నిర్బంధాలు తొలగించడం సంభవం

విజయవాడ, జూన్ 23

విజయవాడలో ఇన్‌ఫ్లుయంజా వ్యాధి తగ్గుముఖం పట్టిందని ఆరోగ్యశాఖ అధికారులంటున్నారు. నిన్న 200 కొత్తకేసులు మాత్రమే రిపోర్టయినాయని, ప్రజారోగ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి. ఎస్. నాయుడు గారు నేడు తెల్పడించారు

20 మంది వైద్య శాఖాధికారులలో 7 మొబైల్ వార్డు ఇప్పుడు రోగులకు చికిత్స చేస్తున్నాయన్నారు నివారణచర్యగా డెట్టాల్‌తో నోరు కడుక్కునే పద్ధతిని ఆరోగ్యశాఖ అధికారులు ప్రజలకు పెట్టారనీ పుష్కరం రేవులలో స్నానంచేసేవారికి, ఇన్‌ఫ్లుయంజాబాధ్చినట్లు అనుమానించిన వారికి ఈపద్ధతి అమలు జరుపుతున్నామని అన్నారు

ఫ్లూవ్యాధిని అరికట్టడానికి ఏర్పాట్లను పర్యవేక్షించే నిమిత్తం డాక్టర్ నాయుడు ఇక్కడికివచ్చారు ఆయన నేడే హైద్రాబాద్ వెళ్ళిపోతున్నారు రాష్ట్ర ఆరోగ్యశాఖవారితో చర్చలు జరిపి, పుష్కరం యాత్రికులపై నిషేధాలు తొలగించరలసిందిగా, అధికారులకు సిఫార్సు చేస్తానన్నారు

పెండ్లి కలహంలో తుపాకి కాల్పులు!

గ్వాలియర్, జూన్ 22

మోరెనా (మధ్యప్రదేశ్) జిల్లా పధూఖెరా గ్రామంలో పెండ్లి పెద్దలలో ఒకడు వేరొకనిని తుపాకితో కాల్పి చంపినట్లు నేటి సాయంకాలం ఇక్కడికి వార్త అందింది.

పెండ్లిపెద్దలలో కలహం పుట్టింది ఒకడు ఇంకొకనిని తుపాకితో కాల్పి చంపి, ఆశవాన్ని దర్గరలోవున్న నదిలో పారవేశాడు పోలీసులు ఆశవాన్ని కనుగొన్నారు.

వరకట్నంలో వ్యాపారం

హుబ్లీ, జూన్ 21

ఒక "పెండ్లికొడుకు" ముందుగా ఒకరి వద్దనుంచి వరకట్నం పుచ్చుకుని, వారిని మోసగించి, ఆ తర్వాత మరొకరి వద్దనుంచి వరకట్నం తీసుకుని పెండ్లి చేసుకోబోతుండగా, పోలీసులు వచ్చి అరెస్టు చేశారు.

ధార్వార్ జిల్లాలో ఈ ఘటన జరిగింది ఈ పెండ్లి కొడుకు గదగ్‌లో ఒక పిల్లను వివాహమాడ్డానికి ఒప్పుకుని, అచ్చాట్లుగా కొంత డబ్బు పుచ్చుకున్నాడు ఆ తర్వాత మరొకరు ఎక్కువ డబ్బు ఇస్తామనగా, వారి దగ్గరకూడా డబ్బు తీసుకున్నాడు అంతట మొదటివారికి ఈ సంగతి తెలిసి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు పెండ్లికుమార్తె ఇంట్లో ఆ మోసగాణ్ణి పట్టుకున్నారు

అహమ్మదాబాద్ కాంగ్రెస్ కమిటీరద్దు

అహమ్మదాబాద్, జూన్ 22

అహమ్మదాబాద్ నగర కాంగ్రెసు కమిటీలోని ఇరవై ముగ్గురు సభ్యులూ జూన్ 28 వ తేదీలోగా రాజీనామా ఇవ్వాలని గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోరారు.

ఈ కమిటీని రద్దుచేసి అడ్‌హాక్ కమిటీని ఏర్పరచాలని జూన్ 16 వ తేదీన ప్రదేశ్ కాంగ్రెస్ తీసుకొన్న నిర్ణయాన్ని అనుసరించి అధ్యక్షుడు చైతన్యకరంగా చర్య తీసుకొన్నారు

మహాసాక్షిల్లా కాంగ్రెస్ కమిటీని గురించి కూడ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం ఇలాంటి నిర్ణయమే తీసుకొన్నది

జంట నగరాలలో 25 వ తేదీ హర్తాళ్

హోల్‌సేల్ వర్తకుల సమ్మెకు సానుభూతిగా

హైద్రాబాద్, జూన్ 22

హైద్రాబాద్, సికింద్రాబాద్‌లలోని హోల్‌సేల్ వర్తకులు జూన్ 15 వ తేదీ నుండి కాలనిర్ణయం లేకుండా సమ్మె చేస్తున్నారు వీరికి సానుభూతి తెలుపుతూ జంట నగరాలలో జూన్ 25 వ తేదీన వర్తకులందరూ తమ దుకాణాలు మూసివేయాలని నేడిక్కడ వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధుల సమావేశంలో విజ్ఞప్తి చేశారు

ఆంధ్రలో అమ్మకం పన్ను రేట్లు తెలంగాణాకు కూడా వర్తింపజేస్తున్నందుకు నిరసనగా హోల్‌సేల్ వర్తకులు సమ్మె చేస్తున్నారు. తెలంగాణా కంటే ఆంధ్రలో అమ్మకం పన్ను రేట్లు ఎక్కువగా వున్నాయి అమ్మకం పన్ను సమన్వయ చట్టంక్రింద ఇవి జూన్ 15 వ తేదీనుండి ఇక్కడ అమలులోకి వచ్చాయి మే నెల సమావేశంలో రాష్ట్ర శాసనసభ ఈ చట్టాన్ని ఆమోదించింది

అణ్వస్త్రాల పంపకం

ఇతర దేశాలకు అమెరికా అణు ఆయుధాలను సరఫరా చేయడానికి నిశ్చయించింది దీనిపై మీ అభిప్రాయమేమిటి అని అడ్గగా నెహ్రూ ఇలా చెప్పారు

"ఈ అణ్వాయుధాలను ప్రపంచమంతటా పంచుతుంటే, సంక్షుణలకు, హింసాకాండకు బీజాలు వేయడమేనన్నమాట పెద్దదేశాలవద్ద ఈ ఆయుధాలు వుండటమే అవాంఛనీయం. అయితే పెద్దదేశాలు కొంత బాధ్యతతో ప్రవర్తించవచ్చు. ఇతరదేశాలన్నిటికీ వీటిని పంచితే అవి ఎలా ప్రవర్తిస్తాయో తెలియదు.

(మిగతా 4 వ పేజీలో)

అలహాబాద్‌లో కలరావ్యాధి

అలహాబాదు, జూన్ 21

అలహాబాద్‌లో ఈరోజు మరో ఇద్దరు కలరావల్ల చనిపోయారు. వీరితో మృతులసంఖ్య 46 కు పెరిగింది మే 1 వ తేదీనుండి ఇక్కడ కలరా వ్యాపించింది

విజయ ట్యుటోరియల్ కాలేజి
ప్రకాశము రోడ్డు పో॥ బా॥ 325 - విజయవాడ - 2 ఫోన్ 875
ఎరగతులు

బి. ఏ	(సెప్టెంబరు)	మెట్రిక్	(మార్చి)
ఇంటరు		ఎస్ ఎస్. ఎల్ సి.	..
మెట్రిక్	..	జూనియర్ మెట్రిక్	..
ఎస్ ఎస్ ఎల్ సి. (అక్టోబరు)		సబ్ జూనియర్ మెట్రిక్	..
		ప్రి సబ్‌జూనియర్ మెట్రిక్	..

గమనిక :- ఉత్తమ శిక్షణ - మంచి ప్రయోగశాల వ్యక్తిగత శ్రద్ధ, కొద్దిసీట్లుమాత్రమే కలవు.
వెంటనే చేరుడు
ఎల్ చిరంజీవిరావు M A ప్రిన్సిపాల్

హేవిళంబి నామ సంవత్సర
ఆంధ్రమాన జ్యేష్ఠ బహుళ
ద్వాదశి తె. 5-8
భరణి సా. 4-17

విశాలాంధ్ర

3 ఆషాఢం 1879
సోమవారం 24-6-57

పారిశ్రామిక విధానం

భారత దేశమంతటా పరిశ్రమల్ని పెంపొందించవలసిన అవసరమున్నప్పటికీ, కేరళ రాష్ట్రంలో విస్తీర్ణం బహు తక్కువై జనాభా ఎక్కువగా ఉండటంవల్ల పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక ప్రాముఖ్యమున్నది.

కేరళ రాష్ట్రం విస్తీర్ణం 14992 చదరపు మైళ్లు. జనాభా ఒక కోటి 54 లక్షలు. ఇతర రాష్ట్రాలన్నిటికన్నా జనసాంద్రత హెచ్చు. భూమిమీద ఒత్తిడి జాస్తి కావడంవల్ల పారిశ్రామికాభివృద్ధే రాష్ట్ర సంక్షేమానికి ప్రధాన సాధనం.

కమ్యూనిస్టు మంత్రివర్గం ఏర్పడిన తర్వాత పబ్లిక్ రంగంలో కొన్ని కొత్త పరిశ్రమలను స్థాపించడానికి సమకట్టినా, కావలసిన వాటినన్నిటినీ స్థాపించగలిగినంత ఆర్థిక స్తోమతి ప్రభుత్వానికి లేదు. ఒక ప్రక్క కేంద్రం సహాయం చేయాలి; ఇంకో ప్రక్క ప్రయివేటు పారిశ్రామికులు ముందుకు రావాలి. అప్పుడుగాని సమగ్రమైన పారిశ్రామికాభివృద్ధి సాధ్యంకాదు.

కమ్యూనిస్టు ప్రభుత్వమున్న రాష్ట్రంలో పెట్టుబడిపెట్టాలంటే పారిశ్రామికులకు అనేకమైన అనుమానాలు, భయాలూ ఉండవచ్చు.

అందుచేత పరిశ్రమల్ని జాతీయం చేయడంలోనూ, ప్రయివేటు పెట్టుబడిదారులకు ప్రోత్సాహమివ్వడంలోనూ, కార్మికులకు – యజమానులకూ మధ్య సామరస్యం సాధించడంలోనూ తామవలంబించనున్న విధానాన్ని వివరిస్తూ కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం ఒక పాలసీ ప్రకటన చేసింది.

పరిశ్రమల్ని జాతీయంచేస్తే న్యాయమైన నష్టపరిహారం చెల్లిస్తామన్నారు. పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడే పెట్టుబడిదార్లందరికీ సంపూర్ణ సహకారమిస్తామన్నారు. అవసరమైతే ఆర్థిక సహాయంకూడా అందజేస్తామన్నారు. సరసమైన లాభాలు లభించేదానికి అనుగుణంగానే ప్రభుత్వ పన్నుల విధానం ఉంటుందన్నారు.

కార్మికులకు – యజమానులకూ మధ్య సామరస్యం నెలకొల్పడానికికృషిచేస్తామన్నారు. కార్మికులకు సరసమైన వేతనాలు, అలవెన్సులు బోనసులు గిట్టుబాటయ్యే విధంగా దీర్ఘకాలపు ఉమ్మడి ఒప్పందాలను ప్రోత్సహిస్తామన్నారు. కార్మికుల న్యాయమైనకోర్కెల్ని అంగీకరించడం ద్వారా యజమానులు ఎలా లాభం పొందవచ్చో నిరూపిస్తామన్నారు. కార్మికులకూ-యజమానులకూ మధ్య స్పర్ధలు తలెత్తకుండా ఉమ్మడి సలహా సంఘాలు స్థాపిస్తామన్నారు. పరిశ్రమల నిర్వహణలో కార్మికులకుకూడా భాగముంటే ఉత్పత్తి ఎక్కువై ఎలా లాభం కలుగుతుందో ప్రభుత్వ పరిశ్రమల్లో ఆచరించి చూపిస్తామన్నారు. కార్మికులు-యజమానులూ ఇష్టపూర్వకంగా సహకరించుకుంటే పారిశ్రామిక శాంతికూడా సాధ్యమన్నారు.

"దేశంయొక్క ఆర్థిక కార్యకలాపాల్లో యజమానులపాత్ర, కార్మికులపాత్ర పరస్పర విరుద్ధమైనవికావు. కార్మికులకు తృప్తికరమైన జీవిత పరిస్థితులు కల్పిస్తే, పెట్టుబడిదార్ల ప్రయోజనాలకు, సమాజంలోని ఇతర వర్గాల ప్రయోజనాలకూ ఎంతో లాభదాయకం కాగలదు" అని కూడా కేరళ ప్రభుత్వం తన విశ్వాసం వెలిబుచ్చింది.

ఈ విధానం కేరళ పారిశ్రామికాభివృద్ధికి దోహదం చేస్తుందనడంలోను, పారిశ్రామికులకు – కార్మికులకూ మధ్య నూతన సంబంధాలను ఏర్పర్చి జయప్రద మవుతుందనడంలోను సందేహంలేదు.

పాక్షిక దృక్పథంతో కార్మికులపై కక్షగట్టి పారిశ్రామిక కల్లోలాలకు కారక మవుతున్న కాంగ్రెసు ప్రభుత్వాలు దీన్నుంచి ఏమైనా గుణపాఠం నేర్చుకుంటాయేమో చూద్దాం.

అస్సాంరాష్ట్రమంతటా సభలు, ఊరేగింపులు

నూనెశుద్ధి కర్మాగారాన్ని బీహార్‌లో పెట్టాలని నిర్ణయించినందుకునిరసనగా

గౌహతి, జూన్ 22

అస్సాంలో కాకుండా బీహార్‌లో నూనె శుద్ధి కర్మాగారం స్థాపించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించినందుకు నిరసనగా, అస్సాం అంతటా నేడు ప్రదర్శనలు జరిగాయి.

వామపక్షాల కార్యాచరణ సంఘం ఈ ప్రదర్శనలను, ఊరేగింపులను ఏర్పాటు చేసింది. అస్సాంలోనే నూనె శుద్ధి కర్మాగారం పెట్టాలని ప్రదర్శకులు కోరారు.

గౌహతిలో పెద్ద ఊరేగింపు పురవీధుల గుండా సాగింది. ఆ తర్వాత ఒక సభ జరిపి, అస్సాం మంత్రివర్గం రాజీనామా ఇచ్చి ఆందోళనలో పాల్గొనాలని కోరుతూ తీర్మానించారు. కర్మాగారాన్ని అస్సాంలో పెట్టకపోతే కలిగే పరిణామాలను ఎదుర్కొనడానికి సిద్ధంగా వుండాలని, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ సభలో పార్లమెంటు సభ్యులు శ్రీ హేమబారువా, శాసనసభ్యులు శ్రీ హరేశ్వరగోస్వామి ప్రసంగించారు.

జోర్హాట్ నగరంలోకూడా ఈ విధంగా ఊరేగింపు, సభ జరిగాయి. అస్సాంపారిశ్రామికాభివృద్ధిపట్ల కేంద్రప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈ సభలో తీర్మానించారు.

బార్‌పేట నగరంలో కూడా, విద్యార్థుల ఊరేగింపు జరిపి, నూనె శుద్ధి కర్మాగారాన్ని అస్సాంలోనే పెట్టాలని కోరారు. ఇంకా ఇతర నగరాలలో కూడా ఈ విధంగానే ప్రదర్శనలు జరిగాయి.

అమెరికా చర్యకు శ్రీ కృష్ణమీనన్ ఆందోళన

బొంబాయి, జూన్ 22

దక్షిణ కొరియాలో అధునాతన ఆయుధాలు ప్రవేశపెట్టడానికి అమెరికా నిర్ణయించడం, తనకు ఆందోళన కలిగిస్తోందని, భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడిక్కడ చెప్పారు.

లండన్ మీదుగా కైరోవెళ్ళేముందు ఆయన ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అమెరికా నిర్ణయాన్ని గురించి తాను పత్రికల్లో మాత్రం చూచానని, ఇంకా ఆ విషయమై ప్రధానితో చర్చించలేదని, అందుచేత ఎక్కువగా వ్యాఖ్యానించదలచలేదని అన్నారు. ఏది ఏమైనా కొరియాలో శాంతి సమస్యతల ఒకగానే పురోగమనం సాగుతుందని ఆశాభావం వెలిబుచ్చారు. కొరియా సమస్య విరామ ముందు వుందని, అందుచేత కొరియాలో జరిగే పరిణామాలన్నీ విరామలో చర్చకు వస్తాయని, ముందుగానే ఏవో నిర్ణయాలకు రావలసిన అవసరం లేదని అన్నారు.

నిరాయుధీకరణ గురించి మాట్లాడుతూ, విరామ నిరాయుధీకరణ ఉపసంఘంలో అమెరికా సోవియట్‌లు చేస్తున్న ప్రతిపాదనలను తాము చూశామని, భారతదేశం గత రెండు మూడేండ్లుగా చేస్తున్న ప్రతిపాదనల ధోరణిలోనే ఇవివున్నాయని శ్రీ మీనన్ తెలిపారు. అయితే ఆ ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలిస్తే తప్ప, ముఖ్యాంశాలలో ఆవీ, భారతదేశప్రతిపాదన ఒకటో కాదో చెప్పలేమన్నారు. నిరాయుధీకరణ విషయంలో ఏడేళ్లలో ఎంత సాధ్యమవుతుందో అది అమలు జరపాలనేది భారతదేశ వైఖరి అని అన్నారు.

అణ్వస్త్రపాటవ పరీక్షల రిజిస్ట్రేషన్ ప్రతిపాదనలకు అమెరికా అంగీకరించనందుకు శ్రీ మీనన్ విచారం వెలిబుచ్చారు. అమెరికా ప్రజలు ఇప్పుడు పాటవ పరీక్షల నిషేధం విషయంలో చాల ముందుకు సాగారని, అమెరికా ప్రభుత్వం కూడా ప్రజాభిప్రాయానికి తలవొంచుతున్నదని అన్నారు.

ఎండతో నడిచే సౌర విద్యుత్ కేంద్రం

రష్యాలోని అరారత్ లోయలో సోవియట్ శాస్త్రజ్ఞుల నిర్మాణం

ఎండలో అద్దంపెట్టి, దానిమీదినుండి ప్రతిబింబించే సూర్యకిరణాన్ని పట్టుకోవడానికి ప్రయత్నించడం వల్ల ఆటోకాదు. అది సౌర విద్యుత్ కేంద్రాలకు మూలసూత్రం కూడాను. ప్రపంచంలో ప్రప్రథమ సౌరవిద్యుత్ కేంద్రం ఆర్మీనియాలో నిర్మింపబడనున్నది. సూర్యరశ్మిని ప్రతిబింబించే అద్దాలద్వారా సూర్యుని అపారమైన వేడిమి, శక్తిసంపదలను భూమిమీదికి తీసుకురాబడుతాయి.

విద్యుత్ కేంద్రంయొక్క పొగగొట్టంగాని, జలవిద్యుత్ కేంద్రంయొక్క కాంక్రీటు ఆనకట్టగాని లేని ఒక అసాధారణమైన విద్యుత్ కేంద్రం నిర్మింపబడుతుంది. ఊరూరు ఒక మైలు వ్యాసార్థంలో వర్తులాకారంలో ఒక స్థల మంటుంది. అద్దాలమీద భూమి పడకుండా కాపాడడానికి ఆ స్థలం చుట్టూ చెట్లుంటాయి. ఈ స్థలం మధ్యలో 130 అడుగుల యెత్తున ఒక స్తంభముంటుంది. దానిమీద ఒక స్టీమ్ బాయిలర్ తిరుగుతూ ఉంటుంది. సౌరశక్తి నీటిని బోయిలింగ్ పాయింట్ వరకూ మరిగించి, ఆవిరి శక్తిని 30 ఎట్మాస్ఫియర్లకు తెస్తుంది. ఈ ఆవిరి విద్యుత్ కేంద్రంలోని టర్బయిన్లకు గొట్టాలద్వారా పంపబడుతుంది. ఈ విద్యుత్ కేంద్రం కెపాసిటీ 1200 కిలోవాట్లు.

ఈ స్తంభంచుట్టూ 23 వైల్ సర్క్యూట్లుంటాయి. ప్రత్యేకంగా తయారు చేయబడిన ఆటోమేటిక్ అద్దాలమీద 1293 పెద్ద అద్దాలుంటాయి. ఆటోమేటిక్ రిలేలు. అద్దాలను సర్వదా సూర్యునివైపుకు తిప్పి ఉంచుతూ, సూర్యకిరణాలను బాయిలర్‌యొక్క చదునుగా ఉండే పైపుకు పంపుతాయి అదే సమయంలో ఇతర ఆటోమేటిక్ రిలేలు, అద్దాలమీద పడుచుడి ప్రతిబింబించే సూర్యకిరణాలు సూటిగావస్తే పడేట్లుగా బాయిలర్‌ను తిప్పుతాయి. సూర్యోదయం కాగానే ఈ కేంద్రం పని ప్రారంభమవుతుంది.

అరారత్ లోయలో బిగర్ విచ్ పరిసరప్రదేశ ప్రాచీన ఎచ్ మియాజిన్ ఓట్టంచెర్యాక్‌ల మధ్య యీ ప్రథమ సౌర విద్యుత్ కేంద్రం నిర్మింపబడుతుంది. ఈ ప్రాంతంలో ఏడాదికి 2600 గంటల సూర్యరశ్మి ఉన్నదని రికార్డులు తెలుపుతున్నాయి. ప్రతి చదరపు అడుగు భూతలానికి సూర్యుని వల్ల ఏడాదికి సుమారు 24,000,000, కిలో కేలరీల వేడిమి లభిస్తుంది. అరారత్ లోయలో సౌరశక్తి వినియోగంవల్ల అనేక వేలయకరాల సారవంతమైన భూమిని సాగుచేయడానికి వీలవుతుంది. సౌరశక్తివల్ల పని చేసే పంపులు, పల్లపుచిత్తడినేలనుండి నీటిని (సబ్‌సాయిల్ వాటర్స్) తోడి, వ్యవసాయానికై పొలాలకు కాలువలద్వారా పంపుతాయి.

సౌరవిద్యుత్ కేంద్రం పక్కటిపూట ఎండగావున్నప్పుడు మాత్రమే పని చేస్తుంది. దీనివల్ల ఒక సమస్యవుత్పన్నమవుతుంది. గ్రీన్‌హౌస్‌కూ, హాట్ బెడ్స్‌కూ నిత్యవేడిమిని యెలా సరఫరా చేయడం? చలికాలంలో ఇరవై కాలువలకు గంటలా ఇచ్చుకెచ్చగా ఉండేట్టుగా చేయడమూ, వేడిమిని సరఫరా చేయడమూ ఎలాగ? దీని కొరకు చక్కటి పరిష్కారం కనుగొనబడింది. ఈ విద్యుత్ కేంద్రంవద్ద, భూగర్భపు రిజర్వాయర్లరూపంలో, వేడిమిని నిలవచేసే మామూలు సాధనాలను (హీట్ ఎక్యుమిలేటరు) నిర్మించబడుతాయి. అవి బ్రహ్మాండమయిన థర్మాస్ ఫ్లాస్కులవలె పనిచేస్తాయి. అందులో, సూర్యరశ్మి వల్ల 70-80 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతకు వేడిచేయబడిన, నీరునిలవచేయబడుతుంది. రాత్రి వేళల్లోనూ, ఎండలేనప్పుడూ ఖర్చయ్యే నీరూ వేడిమీ, ఎండగావుండే రోజుల్లో కేంద్రం పనిచేసేటప్పుడు భర్తీ చేయబడతాయి.

శాస్త్ర విజ్ఞాన పరిమళానికు చెందిన త్రిజజనోవ్‌స్కీ పవర్ ఇన్‌స్టిట్యూట్ సౌర విద్యుత్ కేంద్రాల నిర్మాణానికి జనరల్ పథకం తయారుచేసి సోవియట్ దేశ దక్షిణ రిపబ్లిక్‌లకు నివేదికను చేస్తూ పంపింది. ఆర్మీనియన్ రిపబ్లిక్ మొదట యిటువంటి కేంద్రం నిర్మించడానికితలపెట్టింది నిర్మాతలకు అవసరమైన వివరాలనుఅక్కడిసంస్థలు తయారు చేస్తున్నాయి. ఈ కేంద్రానికై క్లిష్టమైన ఆటోమేటిక్ యంత్రాలను ఆర్మీనియన్ ఫ్యాక్టరీలు తయారు చేస్తున్నాయి.

ఇటీవల వియన్నాలో జరిగిన ప్రపంచ ఎనర్జీ మహాసభలో సౌర విద్యుత్ కేంద్ర నిర్మాణానికి ఒక పథకాన్ని వివరిస్తూ ప్రొఫెసర్ వ్లాడిమీర్ బాయో ఒక వ్యాసం చదివారు. అందులో అసక్తిని రేకెత్తించింది. అనేక దేశాలలో పదార్థ విజ్ఞాన శాస్త్రజ్ఞులు యీ విషయమై కృషిచేస్తున్నారు. కాబట్టి మొట్టమొదటి ఆర్మీనియన్ విద్యుత్ కేంద్రం ప్రపంచశాస్త్ర విజ్ఞానానికి అమూల్యమైన వివరాలను సమకూరుస్తుంది సూర్యుని నుండి చవకగా వేడిమినీ శక్తినీ భూమికి తీసుకువచ్చేందుకు ఇంకా అటువంటి కేంద్రాల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తుంది.

— పావెల్ మర్కుషెంకో.

అమెరికా చర్యకు శ్రీ కృష్ణమీనన్ ఆందోళన

బొంబాయి, జూన్ 22

దక్షిణ కొరియాలో అధునాతన ఆయుధాలు ప్రవేశపెట్టడానికి అమెరికా నిర్ణయించడం, తనకు ఆందోళన కలిగిస్తోందని, భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడిక్కడ చెప్పారు.

లండన్ మీదుగా కైరోవెళ్ళేముందు ఆయన ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అమెరికా నిర్ణయాన్ని గురించి తాను పత్రికల్లో మాత్రం చూచానని, ఇంకా ఆ విషయమై ప్రధానితో చర్చించలేదని, అందుచేత ఎక్కువగా వ్యాఖ్యానించదలచలేదని అన్నారు. ఏది ఏమైనా కొరియాలో శాంతి సమస్యతల ఒకగానే పురోగమనం సాగుతుందని ఆశాభావం వెలిబుచ్చారు. కొరియా సమస్య విరామ ముందు వుందని, అందుచేత కొరియాలో జరిగే పరిణామాలన్నీ విరామలో చర్చకు వస్తాయని, ముందుగానే ఏవో నిర్ణయాలకు రావలసిన అవసరం లేదని అన్నారు.

నిరాయుధీకరణ గురించి మాట్లాడుతూ, విరామ నిరాయుధీకరణ ఉపసంఘంలో అమెరికా సోవియట్‌లు చేస్తున్న ప్రతిపాదనలను తాము చూశామని, భారతదేశం గత రెండు మూడేండ్లుగా చేస్తున్న ప్రతిపాదనల ధోరణిలోనే ఇవివున్నాయని శ్రీ మీనన్ తెలిపారు. అయితే ఆ ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలిస్తే తప్ప, ముఖ్యాంశాలలో ఆవీ, భారతదేశప్రతిపాదన ఒకటో కాదో చెప్పలేమన్నారు. నిరాయుధీకరణ విషయంలో ఏడేళ్లలో ఎంత సాధ్యమవుతుందో అది అమలు జరపాలనేది భారతదేశ వైఖరి అని అన్నారు.

అణ్వస్త్రపాటవ పరీక్షల రిజిస్ట్రేషన్ ప్రతిపాదనలకు అమెరికా అంగీకరించనందుకు శ్రీ మీనన్ విచారం వెలిబుచ్చారు. అమెరికా ప్రజలు ఇప్పుడు పాటవ పరీక్షల నిషేధం విషయంలో చాల ముందుకు సాగారని, అమెరికా ప్రభుత్వం కూడా ప్రజాభిప్రాయానికి తలవొంచుతున్నదని అన్నారు.

బ్రిటిష్ ప్రభుత్వానికి చైనా హెచ్చరిక

హాంకాంగ్, జూన్ 22

నిరుడు హాంకాంగ్‌లో దిగిన ఒక కొమింటాంగ్ విమానాన్ని కొమింటాంగ్ వారికి తిరిగి ఇచ్చివేయడానికి బ్రిటన్ నిర్ణయించినందుకు చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ నిరసన తెలిపింది.

ఈ విమానం నిరుడు క్వాంటుంగ్ రాష్ట్రంమీదికివచ్చింది. అపుడు, చైనా విమానాలుదానినితిరిమి, హాంకాంగ్‌లో దింపివేశాయి. ఇపుడా విమానాన్ని తైవాన్‌కు పంపివేయాలని బ్రిటిష్ అధికారులు నిశ్చయించారు.

చైనా భద్రతకు ప్రమాదం తెచ్చిపెట్టడానికి హాంకాంగ్‌ని కొమింటాంగ్ ముఠా ఉపయోగించుకుంటోంది. దీనిలో మిలాఖవుతున్న బ్రిటన్ తద్వారా కలిగే పరిణామాలకు పూర్తి బాధ్యత వహించవలసి వుంటుంది అని చైనా విదేశాంగ శాఖ హెచ్చరించింది.

హిమాచల ప్రదేశ్ ఎన్నికలు సమాప్తి

సిమ్లా, జూన్ 23

హిమాచల ప్రదేశ్ ప్రాంతీయ సమితికి, ఈ ప్రాంతం నుండి లోక్‌సభకు ఎన్నికలు పూర్తి అయినాయి.

వెనకటి హిమాచల ప్రదేశ్‌లో హోంమంత్రిగావున్న పండిత పద్మదేవ్ నేడు చంబామండీ నియోజకవర్గం నుండి లోక్‌సభకు ఎన్నికైనారు. ఈయనతో ముగ్గురు స్వతంత్రులు, ఒక కమ్యూనిస్టు అభ్యర్థి పోటీ చేసి ఓడిపోయారు.

ఓట్ల వివరాలు: శ్రీ పద్మదేవ్ (కాం) 20,889; శ్రీ తులసీదాస్ కిలాచంద్ (స్వ) 17,114; శ్రీ కాశ్మీరీ సింగ్ (కమ్యూ) 9,912, శ్రీ గుర్‌దిత్ మల్ (స్వ) 4,880; శ్రీ ఎ. ఆర్. సేథల్ (స్వ) 1,842 దీనిలో లోక్‌సభ స్థానాలు నాలుగూ కాంగ్రెసు కైవశమయ్యాయి.

ప్రాంతీయసమితిలో పార్టీల బలాబలాలు ఇప్పుడు ఇలా వున్నాయి: కాంగ్రెసు 22; స్వతంత్రులు 17, నిమ్నజాతుల సమాఖ్య 2; ప్రజా సోషలిస్టు పార్టీ 1.

పంజాబ్ కాంగ్రెస్ అధినేత ఎన్నిక చెల్లదని అర్జీ

న్యూఢిల్లీ, జూన్ 22

పంజాబ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జ్ఞానీ గుర్ముఖ్ సింగ్ ముసాఫిర్ లోక్‌సభ ఎన్నికను సవాలు చేస్తూ అన్నామలై అనే వ్యక్తి అర్జీ దాఖలు చేశారు. ఈ అర్జీని నేడిక్కడ ప్రకటించారు.

జ్ఞానీ గుర్ముఖ్ సింగ్ ముసాఫిర్, ఆయనతో పోటీచేసిన కమ్యూనిస్టు అభ్యర్థి సర్దార్ సోహన్ సింగ్ జోష్ అవినీతి కార్యకలాపాలకుతలపడ్డారని, అందుచేత వారిద్దరి అర్హతలను రద్దు చేయాలని, మూడవ అభ్యర్థి అయిన కృష్ణలాల్ (జనసంఘం) ఎన్నికైనట్లు ప్రకటించాలని ఆయన కోరారు.

ఖైదీని హింసించి ప్రాణాలు తీసిన పోలీసు అధికారి

అహ్మదాబాద్ కోర్టులో పదేళ్లశిక్షవిధింపు

అహ్మదాబాద్, జూన్ 23

రాంసింగ్ అనే మునిసిపల్ వాచ్‌మన్‌ని, అక్రమంగా నిర్బంధించి, హింసాకాండ జరిపాడనే నేరానికి, జతీంద్ర కిశోరుణి అనే పోలీసు ఇన్‌స్పెక్టరుకు అహ్మదాబాద్ అడిషనల్ జడ్జి పదేళ్ళ కఠిన శిక్ష విధించారు. రాంసింగ్ పోలీసు స్టేషనులో చనిపోయాడు.

వాచ్‌మన్ శరీరాన్ని మాయంచేసి నేరాన్ని కప్పిపుచ్చడానికి ప్రయత్నించినందుకు, జనవరి బిల్‌ఖాన్ అనే హోటల్ యజమానికి జడ్జి మూడేళ్ళ శిక్ష విధించారు. మరొక 14 మంది పోలీసులను విడిచిపెట్టారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం పోలీసులు రాంసింగ్‌ను హత్యాగోపణపై 1956 మేనెలలో నిర్బంధించి, అతనిచేత నేరం ఒప్పుకునేట్లు చేయడానికై నానాహింసలూ పెట్టారు. తత్ఫలితంగా అతడు చనిపోయాడు.

ఇన్‌స్పెక్టర్ కిశోరుణి చేసినదేరం చాల తీవ్రమైనదని జడ్జి తన తీర్పులో పేర్కొన్నారు. ప్రజాస్వామ్య దేశం పునాదులు, పౌరుల స్వేచ్ఛపై ఆధారపడివుంటాయి. శాంతి భద్రతలను కాపాడేటప్పుడు, పోలీసులు పౌరుల నాక్షులను రక్షించడం అవసరం అని జడ్జి తెలిపారు. పోలీసు ఆఫీసర్లే పౌరుల స్వేచ్ఛకు వ్యతిరేకంగా నేరాలుచేస్తే, సమాజం పునాదులే కదలిపోతాయిఅనిఅన్నారు. ఉన్నతస్థానంలో వున్న కిశోరుణి, తన బాధ్యతలను విస్మరించడమే కాకుండా, రాంసింగ్ ఎడల అమానుషంగా ప్రవర్తించాడన్నారు.

గ్రామీణ పరపతి సౌకర్యాలు

పెరిగినట్లు రిజర్వు బ్యాంకు నివేదిక

న్యూఢిల్లీ, జూన్ 22

గ్రామీణ పరపతి సౌకర్యాలు బాగా పెరిగినందువల్ల, వ్యవసాయదారులు, తమవద్ద స్టాకులు నిల్వ చేసుకోగలిగారని, ఇటీవల రిజర్వు బ్యాంకువారు సాగించిన విచారణవల్ల తేలుతూంది.

"సహకార బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు ఇస్తున్న రుణాలదృష్ట్యా, ఆంధ్ర ప్రదేశ్‌లో విత్తధరలు పెరుగుదల" గురించి, 1957 ప్రారంభంలో రిజర్వుబ్యాంకు ఒక విచారణ జరిపింది. ఆ విచారణలో కృష్ణా, పశ్చిమ గోదావరిజిల్లాల గురించి క్రింది వివరాలు బయటపడ్డాయి:

1. 1956 జనవరిలో కేంద్ర సహకార బ్యాంకులు సహకార పరపతి సంఘాలకు 18 లక్షల 97 వేల రూపాయల రుణం ఇచ్చివుండగా, 1957 జనవరిలో అంతకు మూడింతలు అనగా 55 లక్షల 17 వేలు రుణం ఇవ్వబడింది.

2. 1956 జనవరిలో కేంద్ర కోఆపరేటివ్ బ్యాంకులు సహకార మార్కెటింగ్ సొసైటీలకు 8 లక్షల 34 వేలు ఇచ్చివుండగా, 1957 జనవరిలో అంతకు రెండింతలు అనగా 16 లక్షల 22 వేలు సుంజూరయింది.

సహకారపరపతి ఈ విధంగా పెరగడం అసాధారణమని, రిజర్వు బ్యాంకు పేర్కొన్నది. ఇతర ప్రాంతాలలోకూడా ఇట్టి పరిణామాలే సంభవించి వుండవచ్చునన్నది. అసలు రిజర్వు బ్యాంక్, వ్యవసాయదారులకు రుణాలివ్వడానికై, సహకార బ్యాంకులకు హెచ్చు మొత్తాలు మంజూరు చేస్తున్నది. ఉదాహరణకు 1955 జూలై-1956 మార్చిల మధ్య రిజర్వు బ్యాంకు సహకార బ్యాంకులకు 17 కోట్ల 40 లక్షలు అడ్వాన్సు ఇచ్చివుండగా, 1956-57 అదేకాలంలో 23 కోట్ల, 6 లక్షలు అడ్వాన్సు ఇచ్చింది.

సహకార బ్యాంకులే గాక, వాణిజ్య బ్యాంకులు కూడా రైతులకు ఋణాలివ్వడం వల్ల వారు వ్యవసాయ సరకుల స్టాకులను పెంచగలిగారు. ధాన్యానికి, విత్తనానికి మారుగా ఆంధ్రలో నాలుగు కేంద్రాలలో బ్యాంకులు 35 లక్షల రుణం ఇచ్చాయి. ఇది 1956 జనవరితో పోల్చిచూచితే రెండింతలన్నా హెచ్చు. దీనితో పాటు వర్తకులకు, మిల్లు యజమానులకుకూడా వాణిజ్య బ్యాంకులు అడ్వాన్సులిచ్చాయి. ఈ అడ్వాన్సులు ఈ ఏడాది ఫిబ్రవరిని తీసుకుంటే నిరుటికన్నా నాలుగుకోట్లు హెచ్చు.

అణ్వస్త్ర పరీక్షలకు నావికుల నిరసన

కలకత్తా, జూన్ 22

పసిఫిక్ మహాసముద్రంలో అణ్వస్త్ర పాటవ పరీక్షలు జరపడానికి ఆసియా ఆస్ట్రేలియా నావికా సంఘాలు తమ నిరసన తెలియజేయ నున్నాయి.

ఆస్ట్రేలియా నావికాసంఘ ప్రతినిధి రస్సో, అఖిలభారత నావికా సమాఖ్య సంయుక్త కార్యదర్శి శ్రీ సలేక్యా నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ ఫస్టిఫిక్ మహాసముద్రంలో అస్త్రపడ్డపుడు అణ్వస్త్ర పాటవపరీక్షలు జరుపుతూ వుండటంవల్ల నావికుల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం ఏర్పడిందన్నారు. జపాన్, చైనా, ఆస్ట్రేలియా, భారతదేశంలోని వివిధ నావికాసంఘాలు వ్యక్తిగతంగా అణ్వస్త్ర పాటవ పరీక్షలను ఆపాలని, ఈ ఆయుధాల ఉత్పత్తిని నిషేధించాలని చాలా కాలంగా ఆందోళన చేస్తున్నాయని చెప్పారు. ఈ పోరాటాన్ని మరింత శక్తివంతం చేయాలంటే భారతదేశం, ఆస్ట్రేలియాలోని నావికాసంఘాలేకాకుండా, ఆసియా, ఆస్ట్రేలియా దేశాలలోని నావికా సంఘాలన్నీ ఒకే వేదికపైకి రావాలని, ఈ అతి ప్రధాన సమస్యపై గట్టి ఆందోళన జరపాలని అన్నారు.

ఆసియా, ఆస్ట్రేలియా దేశాలలో అయిదు లక్షలమంది నావికులు వున్నారు. ఈ నావికా ప్రతినిధులు ఈ సంవత్సరాంతంలో కలకత్తాలో సమావేశమవుతారు.

భారతదేశం, ఆస్ట్రేలియాల నౌకా వాణిజ్యంపై బ్రిటిష్ షిప్పింగ్ కంపెనీల గుత్తాధిపత్యంవున్నందువల్ల ఈ ఉభయ దేశాల జాతీయ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని, నావికా సంఘనాయకులు అన్నారు. అందువల్ల ఈ ఉభయ దేశాల నావికా సంఘాలు తమ ప్రాంతాలలో జాతీయ నౌకాయాన అభివృద్ధికి సంబంధించినంతవరకు పరస్పరం సహకరించుకోవాలన్నారు.

స్వీడన్‌లో నెహ్రూకు స్వాగతం

స్టాక్‌హోమ్, జూన్ 22

స్వీడన్‌లో జాలగుర్రాలపాటు నడపడానికై భారతప్రధాని నెహ్రూ నేడు ఆస్లోనుంచి స్టాక్‌హోమ్ వచ్చారు. విమానాశ్రయంలో స్వీడిష్ ప్రధాని ఎర్లాండర్, విదేశాంగమంత్రి ఉస్టెడ్ అండెన్ మున్నగువారు వారికి స్వాగత మిచ్చారు. విమానాశ్రయంనుంచి నెహ్రూ భారత రాయబార కార్యాలయానికి వెళ్ళిపోయారు. అక్కడ కొద్దిసేపు గడిపిన మీదట స్వీడన్ ప్రధాని మున్నగు వారితో కలిసి హాలి కాస్టర్‌లో ప్రధాని పల్లటూరి నివాసానికి వెళ్ళారు. అక్కడ విందారగించారు. ఈ విందులో స్వీడిష్ మంత్రులు, భారతదేశంలో స్వీడన్ రాయబారి అల్వా మిర్దాల్, స్వీడన్‌లో భారత రాయబారి చోప్రా మున్నగువారు పాల్గొన్నారు.

నెహ్రూకు స్వాగతమిస్తూ ప్రధాని ఎర్లాండర్, ఇలా అన్నారు:

"ప్రపంచ చరిత్రపై తమ ప్రభావముద్రవేసిన కొద్దిమందిలో మీరొకరు. మీరు భారత స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించారు. దేశ స్వాతంత్ర్య సముపార్జన తర్వాత, మొదటి గడ్డు సంవత్సరాలలో మీరు భారతదేశానికి నాయకత్వం వహించారు. మీ విధానంవల్ల భారతదేశానికి ఇప్పటికే చాలా మేలు జరిగివుంది. పిడివాదనలలో మీరు చిక్కుకోలేదు. అందుచేత మీరు గతానికి సంబంధించిన విద్వేష వాతావరణాన్ని విస్మరించగలుగుతున్నారు"

నెహ్రూ సమాధానం చెబుతూ, స్వీడన్ చేరినందుకు తమకు సంతోషంగా వుందని, భారత-స్వీడిష్ దేశాల విధానాలలో పోలికలే తనను స్వీడన్‌కు ఆకర్షించిందని చెప్పారు. పిడివాదాలనుంచి తాను బయటపడ్డానని, స్వీడిష్ ప్రధాని చేసిన ప్రశంసను ప్రస్తావిస్తూ "మేము తప్పులు ద్వారా నేర్చుకోడానికి ప్రయత్నిస్తున్నాం. ఇతర దేశాల అనుభవాలనుంచి కూడా నేర్చుకుంటున్నాం. పొరపాటు పడకుండా వుండటానికి ప్రయత్నిస్తున్నాం" అని అన్నారు.

రెండు రూపాయల కొత్త నోట్లు

బొంబాయి, జూన్ 22

శ్రీ హెచ్. వి. అయ్యంగార్ సంతకంతో రెండురూపాయల నోట్లు త్వరలో చెలామణీలోకి వస్తాయని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు నేడొక ప్రకటనలో తెలియజేశారు.

రేడియో నాటికా రచయితలసభ

న్యూఢిల్లీ, జూన్ 22

రేడియోనాటికా రచయితలసమావేశం జూన్ 24 వ తేదీన బెంగుళూరులో ప్రారంభమవుతుంది. కేంద్ర సమాచార మంత్రి డాక్టరు కేస్కర్ ఈ సమావేశాన్ని ప్రారంభిస్తారు. సమావేశం ఆరురోజులు జరుగుతుంది. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ భాషలకుచెందిన రచయితలు ఇందులో పాల్గొంటారు. ఆలిండియా రేడియో ట్రైనింగ్ స్కూలు నిబ్బంది ఈ సమావేశాన్ని ఏర్పాటుచేసింది.

దక్షిణదేశంలో రేడియో నాటిక రచయితలే కాకుండా, ఇతర ప్రసిద్ధ నాటికా రచయితలుకూడా ఈ సమావేశానికి ఆహ్వానింపబడ్డారు. వివిధ భాషలలో రచయితలు, నాటికా రచయితలు మొత్తం 24 మంది ఈ సమావేశంలో పాల్గొంటారు.

రేడియో నాటికలు, తదితర రచనలకు సంబంధించిన సమస్యలపై ఈ సమావేశంలో చర్చలు జరుపుతారు. రేడియోకు అ

కమ్యూనిస్టుపార్టీ నిధికి కానుకలు

తిరువూరు, జూన్ 22

తిరువూరు తాలూకా కనుమూరు గ్రామస్థులు శ్రీ వి. అప్పారావుగారి కుమారుడు శ్రీ శేషగిరిరావు, తరలక్ష్మి గార్ల వివాహ సందర్భంలో కమ్యూనిస్టుపార్టీకి రు 50/- లు విరాళంగా ఇచ్చారు.

నందిగామ తాలూకా చింతలపాడు గ్రామంలో సూర్యశేషర సంగమేశ్వర్రావు, రాధాకుమారిగార్లు తమ వివాహసందర్భంలో కమ్యూనిస్టు పార్టీకి రు. 25/- లు. విరాళంగా యిచ్చారు.

వీరులపాడు గ్రామంలో నీరుకొండ సాగేశ్వర్రావు, వీరమ్మగార్లు తమ వివాహసందర్భంలో రు. 10/-లు కమ్యూనిస్టుపార్టీకి విరాళంగా సమర్పించారు.

గుంటూరుజిల్లా బాపట్ల తాలూకా బల్లుకూరుపాలెం నాగుబోయిన సాంబయ్యగారు తమ బాల్య కుమార్తె సీతారామమ్మగారి వివాహ మహోత్సవ సందర్భంలో కమ్యూనిస్టుపార్టీ నిధికి రు 20/ లు విరాళంగా ఇచ్చారు.

ఇదే గ్రామంలో కాండ్రు సుబ్బయ్యగారు తమ కుమారుని వివాహసందర్భంలో కమ్యూనిస్టుపార్టీ నిధికి రు 20/ లు ఇచ్చారు.

కృష్ణాజిల్లా మంటాడలో పులి సీతారాము య్యగారు గృహప్రవేశ మహోత్సవ సందర్భంలో కమ్యూనిస్టు పార్టీ నిధికి రు 5/ లు ఇచ్చారు.

భీమవరంలోని 19 వ వార్డులో శ్రీ చొక్కా వెంకన్న పర్వేశుగార్లు తమ పుత్రుల వివాహ సందర్భంలో కమ్యూనిస్టు పార్టీ నిధికి రు 5/ లు ఇచ్చారు.

ఇదేవిధంగా పీరవానరంలో శ్రీ మీసాల దక్షిణామూర్తిగారు తమ కూతురు నాగరత్నంగారి వివాహ సందర్భంలో రు 5 లు విరాళంగా ఇచ్చారు.

నెల్లూరు తాలూకా పిడుగు పాలెంలో మర్రి రాజయ్యగారు పార్టీ నిధికి రు 10 లు సమర్పించారు.

సభలు-సమావేశాలు

పరంగలు తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం ఈనెల 30, జూలై మొదటి తేదీలందు జానుముకొండలో జరుగుతుంది. శ్రీయుతులు ఎస్. రామబాధం, ఎస్. వి. శ. ప్రసాదుగార్లు హాజరవుతారు.

♦ ♦ ♦

ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ సంఘ జనరల్ బాడీ సమావేశం గుడివాడలో ఈనెల 30 వ తేదీన ఉదయం 9 గంటలకు జరుగుతుంది.

రేడియో

మంగళవారం : జూన్ 25

విజయవాడ

ఉదయం : 7-15 మిర్తిపాడు పిప్పళ్ళ మీరాదాస్ : నాదస్వరం; 2-0 సితార్ : నిలయ విద్వాంసుడు; 2-15 సారంగి . నిలయ విద్వాంసుడు; 5-30 మిర్తిపాడు పిప్పళ్ళ మీరాదాస్ నాదస్వరం; 6-15 కొబ్బరిచెట్లపోషణ ఉప్పల్ల లక్ష్మీనారాయణ, పరిచయ ప్రసంగము, చిన్న మొత్తాల ప్రణాళికలు - సి.హెచ్. సుబక్షిణాదేవి - ప్రసంగం; 7-0 (తె. వా); 7-15 పురాణ కాలక్షేపం - కొండూరి వరసింహం; 7-30 పద్యోపన్యాసం : ఎ. రామస్వామి, ఎన్. సి.హెచ్. కృష్ణమాచార్యులు, టి. శేషయ్యలు, డి. రామమోహనరావు : మృదంగము; 9-15 సాహిత్యసందిని : ధ్రువగీతలు-కావ్యపఠనము (వివిధ కావ్యముల నుండి) గురుజాడ రాఘవశర్మ; 10-30 సమాప్తి.

హైద్రాబాద్

ఉదయము : 8-15 (హిం. వా); 8-30 మహ్మద్ సుభాన్ ఖాన్: తబ్లా; 8-45 రాజమణి : భజన్, గీత్; 1-0 శకుంతలా విలాపం: ఏకపాత్రాభినయం 1-30 నాదస్వరం; 5-30 భాస్కర్ లక్ష్మణ్ కేల్కర్, బృందం : భజన్; 6-15 వాద్యగోష్ఠి; 6-30 బచ్చే మాసానికి వ్యవసాయదారులకు సూచనలు, గీతావళి : వసంతా శంకర్; 7-15 గీతావళి : వసంతా శంకర్; 7-30 కవితావళి; 8-0 మహ్మద్ సుభాన్ ఖాన్ తబ్లా; 8-10 రామలింగం . సితార్; 8-30 పల్లకి సేవాప్రబంధం-సంగీత రూపకము, నిర్వహణ : విజయా మారి వరదరాజఅయ్యంగార్; 9-30 అజంతా : సంగీత రూపకము (ఉర్దూ) 10-0 మహ్మద్ సుభాన్ ఖాన్ : తబ్లా; 10-10 రామలింగం : సితార్; 10-30 సమాప్తి.

లేఖలు

విజయవాడలో ట్రాఫిక్ నిబంధనలు

మహాశయా !

కృష్ణాపుష్కరం పుణ్యమా అని విజయవాడలో ట్రాఫిక్ నిబంధనలను అమలు జేయడంలోను, తత్సంబంధమైన ఏర్పాట్లను విస్తృతపర్చడంలోను అధికారులు శ్రద్ధవహించడం సంతోషకరం. బందరు, ఏలూరు రోడ్లలోని వీధి మొగలలో ట్రాఫిక్ పోస్టు(సిమెంటు దిమ్మలు)లను నిర్మించారు. రద్దీగా ఉండే కొన్ని మొగలలో నెమ్మదిగా నడపాలని హెచ్చరిక బోర్డులను పెట్టారు. ఈ ఏర్పాట్లు లారీల, కార్ల వేగం అదుపులో పెట్టడానికి ఉపకరించేమాట నిజం. కాని విజయవాడలో ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా ఎప్పుడూ అమలు జరపని దుస్సాంప్రదాయం ఫలితంగా, నిర్మాణదశలోనే ఈ సిమెంటు పోస్టులు అక్కడం లారీలో, కారులో, బస్సో గుద్దుకొనడంవలన చెడిపోయాయి. సిమెంటుపోస్టులను ఏర్పాటు చేసినవారు వాటిపై లైట్లను ఏర్పాటు చేయడం సనీసవిధి కదా! లేదా ఏ తాత్కాలిక ఏర్పాట్లనైనా చేసి ఉండాల్సిందికదా! ఏది ఏమైనా విజయవాడలో రోడ్డు ప్రమాదాలు తగ్గడానికి, కార్ల, లారీల వేగాన్ని అదుపులో పెట్టడానికి ఈ సిమెంటు పోస్టుల ఏర్పాటు చాల తోడ్పడుతుంది. అందుచేత వీటిని పుష్కరం అయిన తరువాత తొలగించక అదేవిధంగా ఉంచాలి. వీటిపై దీపాలను పెయ్యాలి. రద్దీగా ఉండే సమయాల్లో అంటె ఉదయం సాయంత్రం వేళల ట్రాఫిక్ పోలీసులనుకూడా పెయ్యాలి. ప్రస్తుతం పేస్తున్న ట్రాఫిక్ సౌకర్యాలను యథాతథంగా ఉంచాలి.

ఇట్లు

వి. రఘురామయ్య,

విజయవాడ.

అటవీ సలహా సంఘం

మహాశయా !

ప్రభుత్వం ఈ మధ్య అటవీ సలహాసంఘం ఏర్పరచింది. ఈ కమిటీ అటవీ ప్రాంతాల సమస్యలను సమగ్రంగా పరిశీలించాలి. ముఖ్యంగా ఆ ప్రాంతాలలోని గ్రామాల ప్రజలు తమ నిత్య జీవితావసరాలకు అడవులపైనే ఆధారపడతారు. పేదలు కూలీలు అటవీ సామగ్రిని ఆధారం చేసుకొనే తమ జీవితం గడుపుతారు. అటవీ పరిసర ప్రాంతాలలో ప్రభుత్వమే డిపోలు ఏర్పాటుచేసి, ప్రస్తుతం అటవీ సామగ్రినితెచ్చి అమ్ముకొనే కూలీలనే పనిలో పెట్టుకొని ఈ డిపోల ద్వారా సరసమైన రేట్లకు అమ్మిస్తే అటు ప్రభుత్వానికి ఆదాయము వస్తుంది. దొంగతనం తగ్గుతుంది. జీతాలుంచాలని ఫారెస్టు చిన్నఉద్యోగులు తీసుకొనే లంచాలు తగ్గుతాయి. ప్రస్తుతం చేసిన సలహాకమిటీని కూడా విస్తృతపరచి అన్ని రాజకీయపక్షాల వారికి, శాసన సభ్యులకు కూడా సభ్యత్వ మిచ్చి బ్రిటిష్ ప్రభుత్వ హయాములో ఉన్న ఫారెస్టు చట్టాలను సవరించి, అటు అడవుల అభివృద్ధికి, ఇటు అటవీ సంపద చక్కని యోగానికి అనువైనపంథా అవలంబించాలి.

ఇట్లు,

యం. నాసర్ బేగ్,

అధ్యక్షుడు,

మార్కాపురంతాలూకా యువజన సంఘం అధ్యక్షుడు, కొలుకుల.

టీచింగు గ్రాంట్ల బట్వాడాలో జాప్యం

మహాశయా !

నూజివీడు తాలూకాలో సి. యం. యస్. పాఠశాలలకు ఏప్రియల్ నెల గ్రాంట్లు బట్వాడా చేయలేదు.

పుయ్యూరు రేంజి జానియరు డిప్యూటీ యిన్‌స్పెక్టరుగారి క్రింద నున్న నూజివీడు రేంజి రంగనగూడెం, రాజగోపాలపురం, సింగనగూడెం, కిష్టవరం మొదలగు అనేక గ్రామాలలోని ఉపాధ్యాయులకు మార్చి, ఏప్రియల్ నెలల గ్రాంట్లు మరికొన్నింటికి ఫిబ్రవరి నుండి యిప్పటి వరకు రావలసిన గ్రాంట్లు ముట్టలేదు.

నూజివీడు రేంజి, హనుమాన్ జంక్షను హిందూ ఎలిమెంటరీస్కూలులో సహోపాధ్యాయులుగా పనిచేయుచున్న శ్రీ యస్. రాఘవయ్యగారి టీచింగు గ్రాంటును నూజివీడు అప్పారావుపేట హిందూ ఎలిమెంటరీస్కూలు ప్రధాన, సహోపాధ్యాయుల ఇద్దరి టీచింగు గ్రాంట్లను ఈ సంవత్సరము ఆనవరికెల నుండి యిప్పటి వరకును శ్రీ నూజివీడు రేంజి సీనియరుడిప్యూటీ యిన్‌స్పెక్టరుగారు సిఫారసు చేయకుండా క్రమ విరుద్ధముగా నిలుపుదల చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యీ విచారకరమైన పరిస్థితులను పోగొట్టి, ఉపాధ్యాయుల జీతాలను వెంటనే బట్వాడా చేయించవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు,

నాదెళ్ళ సీతారామాచారి,

కార్యదర్శి, కృష్ణాజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం, తేలప్రోలు.

నెల్లూరు పింగాణీ కంపెనీ పరిస్థితులు

మహాశయా !

ఆంధ్రప్రదేశ్ లేబరు కమిషనరు ఎదుట కుదుర్చుకున్న ఒప్పందాన్ని నెల్లూరు ఇండియా సిరమిక్స్ లిమిటెడ్ మేనేజిమెంటువారు ఉల్లంఘించారు. ఒప్పందంలోని దాదాపు అన్ని క్లాజులను మేనేజిమెంటు వుల్లంఘించడమే గాక యీ మధ్య లోడింగు సెక్షనులోని 30 మంది శాశ్వత పనివారిని కాంట్రాక్టు పద్ధతిమీద పది దినములనుండి పని చేయించుతున్నారు. ఫ్యాక్టరీలోని మొత్తం కార్మికుల కూలీరేటు పెంచాలనే కోర్కె విషయమై యింకనూ అసిస్టెంటు లేబరుకమిషనరు పరిశీలించి కన్సీలియేషన్ జరుపవలసివుండగా యీవిధంగా కార్మికుల సర్వీసు మరతులను మార్చివేశారు. మేనేజిమెంటు ఈ కాంట్రాక్టుపద్ధతి ప్రవేశపెట్టడం ద్వారా ఒప్పందాన్ని పూర్తిగా వుల్లంఘించటమేగాక కార్మికులచే ఓవర్ టైమ్ పనిచేయించి ఫ్యాక్టరీచట్టాన్ని కూడ మేనేజిమెంటు ఉల్లంఘించింది. పైన ప్రభుత్వాధికారులు తగుచర్య తీసుకోవాలని కోరుతున్నాను.

ఇట్లు,

పి. రామకోటయ్య.

నెల్లూరు

వంగిపురం చెరువు లోతట్టు భూములు

మహాశయా !

గుంటూరుజిల్లా వంగిపురానికి చెందిన చెరువు లోతట్టు భూమి 50 ఎకరాలను సుమారు పంద పేదకుటుంబాలవారు 1951 నుండి సాగుచేసుకొని జీవిస్తున్నారు. అప్పటి నుండి ప్రభుత్వం విధించే పన్నులను, శిస్తులు కడుతున్నారు. ఇప్పుడీ భూమిని ఈ పేదలనుండి లాగుకొని రాజకీయ బాధితులు కివ్వాలని ప్రభుత్వం తలపెట్టింది. ఇది ఆపండి, ఇందోసు కాంగ్రెసు సభల ఆశయాలకు పూర్తిగా విరుద్ధం. పేదలు సాగుచేసు కుంటున్న భూముల నుండి వారిని తొలగించి, ధనవంతులైనవారికి రాజకీయ బాధితులనే పేరుతో ఆ భూములను యివ్వడం ప్రభుత్వ ధర్మం కాదు.

ఇట్లు,

మానసాని వెంకటేశ్వర్లు.

వంగిపురం.

నరసంపాలెం మేనేజిమెంటు స్కూలు

మహాశయా !

కృష్ణాజిల్లా దివి తాలూకా నరసంపాలెం గ్రామ హరిజనవాడలో పూర్వంనుంచి వుంటున్న మేనేజిమెంటు స్కూలును అధికార్లు అనుమతి తీసుకోకుండానే మేనేజరు గ్రామంలోకి మార్చాడు. ఇందులో 5-6 మంది పిల్లలకన్నా మించిలేరు. హరిజనవాడలో లోగడ నుంచి స్కూలు జరిగే పాకలోనే హరిజనులు వేరే మాష్టరును ఏర్పాటు చేసుకొని స్కూలు మామూలుగా జరుపుకొనుచున్నారు. ఈస్కూలులో 35 మంది పిల్లలున్నారు. ఉపాధ్యాయుని జీతం భరించుట హరిజనులకు కష్టంగా వున్నది.

యీ విషయం పై అధికార్లకు పిటిషన్లద్వారా అనేకసార్లు ప్రజలు తెలియజేసియున్నారు. కాని యింత వరకు ఎవరూ విచారించలేదు. మేనేజరుకు స్కూలుకు తన యిష్టము వచ్చినట్లుగా పిల్లి సంసారంలాగా మార్చుటకు ఎలాంటి అధికారము వున్నదో విచారణ జరిపించాలని కోరుతున్నాను.

మేనేజరు స్కూలులో 5-6 మంది పిల్లలున్నా ఉపాధ్యాయులు యిద్దరు. హరిజన వాడలోవున్న స్కూలులో 35 మంది పిల్లలున్నా ఒక మాష్టరే.

విద్యాశాఖాధికార్లు ఈ పాఠశాల విషయం వెంటనే తనిఖీ చేయించి న్యాయాన్ని కలుగు జేస్తారని ఆశిస్తున్నాము.

ఇట్లు,

కొల్లి సీతారామయ్య.

నరసంపాలెం.

ఖమ్మంజిల్లాలో రోజురోజుకూ విషమిస్తున్న ఆహార పరిస్థితి

అదుపులో పెట్టేందుకు జిల్లావ్యవసాయకూలీ సంఘ అధ్యక్ష, కార్యదర్శుల సూచనలు

విజయవాడ, జూన్ 22

ఖమ్మంజిల్లాలో రోజు రోజుకూ విషమరూపం దాలుస్తున్న ఆహార పరిస్థితిని అదుపులో పెట్టేందుకు కొన్ని సూచనలు చేస్తూ జిల్లా వ్యవసాయకూలీ సంఘ అధ్యక్షుడు శ్రీ టి. గోవిందు, కార్యదర్శి శ్రీ రజబలీగార్లు సంయుక్తంగా ఈ క్రింది ప్రకటన చేశారు.

ఖమ్మంజిల్లాలో ఆహార ధాన్యాల ధరలు రోజు రోజుకు విపరీతంగా పెరిగిపోతున్నవి. యీరోజున ధాన్యం బస్తా రు 30 ల, బస్తా జొన్నలు రు 40 నుండి రు 45 రూపాయిల వరకు అమ్ముతున్నాయి. గ్రామాలలో యున్న వ్యవసాయ కూలీలు, పేద రైతులు మొదలుకొని పట్టణాలలోని కార్మికులు, చిన్నవుద్యోగస్తులవరకు పెరిగిపోతున్న ధరలనుచూచి చాలా భయాందోళన చెందుతున్నారు.

గ్రామాలలో భూస్వాములవద్దకు వెళ్ళి కూలీలు, పేదరైతులు ప్రతి సంవత్సరం యిచ్చినట్లు సాగులకుంత్వమని అడిగితే ఆహారధాన్యాలవున్నా ధరల పెరుగుదలను చూచి యిచ్చుటకు నిరాకరిస్తున్నారు. ఆహార ధాన్యాలతోపాటు జీవితావసర వస్తువుల ధరలుకూడా విపరీతంగా పెరిగిపోతున్నవి. యిప్పటికి పల్లెల్లో, పట్టణాల్లో యున్న పేద ప్రజల్లో సగంమంది పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉదాహరణకు ఖమ్మం ఫిర్కాలో, యిల్లెందు తాలూకాలోని శిరిపురం గుండాల, పాల్వంచ మొదలగు ప్రాంతాలలో నివసించే కోయ, లంబాడీ ప్రజలు అడివి కట్టెలు అమ్మి అడబ్బు జేతబట్టుకొని ఆహార పదార్థాలకోసం గాలించినా దొరకక 20, 30 మైళ్ళలోవున్న ఖమ్మం, యిల్లెందు, గార్ల పట్టణాలకు వెళ్ళి ఆహారపదార్థాలు కొనుక్కోవలసి వస్తున్నది. ముఖ్యంగా వైరా ప్రాజెక్టు క్రింది గ్రామాలలోవున్న వ్యవసాయకూలీలు, పేదరైతులు, మధ్యతరగతి రైతాంగంకూడా అధిక సంఖ్యలో పుపవాసాలు వుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. జిల్లాలో దాదాపు అన్ని ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి ఏర్పడుతున్నది.

ధాన్యం నిలవలపై బ్యాంకులు విపరీతంగా అప్పులివ్వటానికి ప్రభుత్వం ఏర్పాటు చేయటంతో మిల్లుయజమానులు, భూస్వాముల విపరీతంగా అరాలాలు తీసుకొని ధాన్యాన్ని తక్కువ ధరలకు కొని చేసి నిల్వపోసి ధరలు పెంచారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకూలీ సంఘం అనేకసార్లు ఈ సమస్యను ప్రభుత్వదృష్టికి తీసుకొచ్చింది. శాసన సభలో ప్రతిపక్ష సభ్యులు ధరలు పెరుగుదలను అరికట్టాలని, చౌకడిపోలు తెరవాలనే తీర్మానం ప్రవేశపెట్టారు. అయినా ప్రభుత్వం ధరల నరికట్టే విషయంలో తగుశ్రద్ధ తీసుకొన్నట్లు కనబడదు.

ప్రభుత్వం వెంటనే మిల్లుయజమానులనుండి భూస్వాములనుండి దాన్యం సేకరించి గ్రామ గ్రామాన డిపోలు తెరచి చౌకగా విత్యాం, జొన్నలు అందించాలి. ధాన్యం నిల్వలను విడుదలచేసి దాన్యపు ధరలను అరికట్టాలి. ఆహారధాన్యాలు కొనుక్కొనేందుకు పేదప్రజలవద్ద డబ్బు కూడలేదు. అందుచేత ప్రభుత్వం ప్రతి పేదకుటుంబానికి కరువు అప్పులు యివ్వాలి.

పేద ప్రజానీకం కరువురాక్షసికి బలికాక మునుపే జిల్లాలోని రాజకీయ పార్టీలు ప్రజాస్వామికవాదులు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన గావించి ప్రభుత్వం పైన వివరించిన కనీస చర్యలు తీసుకొనేవరకు ఆందోళన చేయాలని కోరుతున్నాం.

బీడీ కార్మికులకు రాష్ట్రసంస్థ ఆవశ్యకత

గుంటూరు కార్మికుల విజయం

గుంటూరు, జూన్ 16

గుంటూరు హస్తంబీడీ ఫ్యాక్టరీ యజమానులు చట్టానికి విరుద్ధంగా ఫ్యాక్టరీ మూసివేసినందుకు కార్మికుల ఆందోళన జరిపి 89 రోజులు పని నిలుపుదలకు పరిహారం తీసుకున్నారు. ఈసందర్భంలో గుంటూరు బీడీ కార్మిక సంఘాలు శ్రీ ఎం. హెచ్. మరీఫ్‌గారు ఇట్లు తెలియజేస్తున్నారు.

చట్టానికి విరుద్ధంగా బీడీ కంపెనీ యజమానులు సెలకు 10 రోజులు ఫ్యాక్టరీలు మూసివేస్తున్నారు. ఇందువలన పనులులేక కార్మికులు నానా అవస్థపడుతున్నారు. అందుచేత ఈ చట్టాన్ని యజమానులు రాష్ట్ర మంతటా అమలు జేసేటట్లు తగు ఆందోళన ఉద్యమం నిర్మించవలసిన అవసరం ఎంతో ఉంది. త్వరలోనే రాష్ట్ర బీడీ కార్యకర్తల సమావేశం గుంటూరులో జరుపుతున్నాము. తేదీలు తదితర వివరాలు తరువాత తెలుపబడతాయి.

విజయవాడ విశేషాలు

విజయవాడ అన్నదానసమాజంలో ఈనెల 21 వ తేదీ నుంచి జూలై 2వ తేదీ వరకు అన్నదాన సమాజం పుష్కరం ఫీడింగు కమిటీ పుష్కరాలను పురస్కరించుకొని ప్రతిరోజు ఉదయం గం. 11 లకు 500 మందికి అన్నదానం చేయాలని నిర్ణయించారు. ఈ పన్నెండు రోజులూ సాయంత్రం గం. 5-30 నుండి గం. 7-30 లవరకు ఆధ్యాత్మిక ఉపన్యాసాలు ఏర్పాటు చేశారు.

రేపల్లె, జూన్ 17

రేపల్లె తాలూకా పమిడిముర్రు వ్యవసాయకూలీ పల్లెలో ఈ నెల 11వ తేదీన 90 ఇండ్లు అగ్నిప్రమాదంవలన కాలిపోయాయి. గ్రామంలోని రైతాంగం ఒక రోజు ఉచిత భోజన సదుపాయాలు చేశారు. వ్యవసాయకూలీ సంఘ కార్యకర్తలు నాలుగు దళాలుగ ఏర్పడి చుట్టుప్రక్కల గ్రామాలలో రు. 256 లు విరాళాలు వసూలు చేశారు.

అగ్ని బాధితులకు సహాయం చేయడానికి ప్రభుత్వోద్యోగులు సత్వర చర్యలు తీసికొనాలి.

హైద్రాబాద్ గోదాముల్లో ముక్కిపోయిన బియ్యం

తాము అమ్మజాలమని కడప మార్కెటింగ్ సొసైటీవారి నిరాకరణ

చౌకడిపోల కొరకు ప్రజాందోళన

(విశాలాంధ్ర విలేఖరి)

కడప, జూన్ 20

హైద్రాబాదు గోదాముల్లో ముక్కిపోయి పురుగు పట్టిన బియ్యం తమకు లెప్పించి యిచ్చినా ఫలితంలేదనీ, ఆ సరుకును ప్రజలకు తాము అమ్మజాలమనీ కడప కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీవారు అధికారులకు చెప్పినట్లు ఇటీవల కమ్యూనిస్టు ప్రముఖులు, పౌరప్రముఖులు కలెక్టరు వద్దకు రాయబారం వెళ్ళిన సందర్భంలో తెలిసింది.

కడప పట్టణ కమ్యూనిస్టు కమిటి అధ్యక్షుడు జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. ఈశ్వరరెడ్డిగారు పట్టణ తాలూకా కమ్యూనిస్టుసభ్యులు శ్రీ జె. సి. సుబ్బన్న, డాక్టర్ జి. సుబ్బయ్య, శ్రీ ఎన్. నాగిరెడ్డి, శ్రీ ఎన్. ఈశ్వరరెడ్డిగార్లున్నూ, పట్టణ ప్రముఖుల తరుపున శ్రీ వి. వెంకటేశ్వర్లు, శ్రీ మోతా వెంకటసుబ్బయ్యగార్లు ఈనెల 16 వ తేదీన కడపజిల్లా కలెక్టరుగారిని కలుసుకొని కడపలో ఆహారధాన్యాల చౌకడిపోలను స్థాపించాలని కోరుతూ 1525 మంది సంతకాలు చేసిన మహజర్లను సమర్పించారు. మహజర్లలో యిలా వివరించారు.

"కడపలో ఆహార ధాన్యాలు ధరలు విపరీతముగా పెరగిపోయాయి. బియ్యం ప్రస్తుతం కేజి 1వ 1-1-0 ధరలో విక్రయిస్తున్నారు. యింకా పెరిగే సూచనలున్నవి. ఈ విపరీత ధరలకు పట్టణంలో గల పేద, మధ్యతరగతి ప్రజలు కొనలేకున్నారు. కావున పట్టణంలోని రెండు, మూడు వార్డులకు ఒక డిపో చొప్పున చౌక ధాన్యపుడిపోలను ఏర్పాటుచేయాలి."

దీనిపై కలెక్టరుగారు సమాధానం చెపుతూ చౌకడిపోలను గురించి కడప కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి వారితో సంప్రదించామని, తర్వాత హైద్రాబాదులో బియ్యం స్టాకు వున్నదనగా అచటినుండి తెచ్చుటకు సిద్ధమని అవి చాల పురుగుపట్టి వాసనగా యున్నందున కో-ఆపరేటివ్ సొసైటివారు ఈ గబ్బుపరుకు ప్రజలకు విక్రయించజాలమన్నారని తెలియజేశారు. అందుచేత యింతవరకు డిపోలు పెట్టలేదన్నారు. యిటీవల కేంద్ర ఆహారమంత్రి శ్రీ జైన్‌గారు చెప్పినట్లు మార్కెటు రిపోర్టులనుబట్టి ధాన్యంధరలు తగ్గుముఖం పట్టుతున్నాయని తాము భావిస్తున్నామన్నారు.

దానిపై రాయబారవర్గంవారు ఇది యథార్థం కాదని, ధరల తగ్గుముఖం పట్టడానికి బదులు పెరుగుతున్నదని కావున యథార్థ పరిస్థితులను గమనించి వెంటనే చౌకడిపోలు స్థాపించవలసిందని కోరారు. ఈ విషయం ప్రభుత్వానికి తెలుపగలమని కలెక్టరుగారు చెప్పారు.

కడపజిలాలో కట్టెల కొయిత

కడప, జూన్ 20

కడపజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. ఈశ్వరరెడ్డిగారు ఈ నెల 16 వ కడపజిల్లా కలెక్టరుగారిని కలుసుకొని కడపజిల్లాలో ప్రస్తుతం కట్టెల ధర విపరీతంగా పెరిగిపోయిందనీ వ్యవసాయ పనిముట్లు రైతులకు సక్రమంగా అందజేయవలసిన అవసరం తెలుపుతూ ఒక మెమొరాండమును సమర్పించారు. అందులో యిలా కోరారు.

"ఈ సంవత్సరం కూపుల వేలం రద్దుచేసినందున కట్టెల ధర టన్నుకు 32/- ల నుండి రు 44/- వరకు పెరిగిపోయింది. కాగా ప్రభుత్వం వేలం రద్దుచేసినందుకు ప్రత్యామ్నాయంగా ప్రజలకు కట్టెలు ఎలా సరఫరా చేయాలనుకున్నదీ వ్యవసాయ పనిముట్లు రైతులకు ఎలా లభ్యమయ్యేదీ తెలియడంలేదు. యిలాగైతే యింకా రేట్లు ఎక్కువ అయ్యే ప్రమాదం ఉంది. దీనిలో పేద మధ్య తరగతి ప్రజలు చాల యిబ్బంది పడుతున్నారు. కావున ప్రభుత్వం వెంటనే శ్రద్ధతీసుకొని కట్టెలు ముందు లభ్యమవుతున్న ధరకే సప్లయిచేయాలి. అలాగే వ్యవసాయదారుల కవసరమైన పనిముట్లు సక్రమంగా లభించునట్లు చూడాలి."

దీనిపై కలెక్టరుగారు సమాధానం చెబుతూ ప్రభుత్వ వుత్తర్వు మేరకు వేలం రద్దు చేశారనీ మీరు సూచించిన విషయాలను ప్రభుత్వానికి పంపుతానని అంతకంటే తాము ఏమి చేయజాలమని చెప్పారు.

రైతు నాయకుల ప్రకటన

కంటచెరకు, వ్యవసాయ పనిముట్ల కొరతను పరిష్కరించడానికి ప్రభుత్వం వెంటనే తగు చర్యలను తీసుకోవాలని కోరుతూ కడపజిల్లా రైతు సంఘాధ్యక్షులు శ్రీ వై. ఈశ్వరరెడ్డిగారు ప్రొద్దుటూరు తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ ఆర్. ఇంద్రసేనులరెడ్డి ఎం. ఎల్. ఎ. గారు ఒక ప్రకటన చేశారు. అందులో వారిలా తెలియజేశారు:

చందన చెట్లను కంట్రాక్టర్లు కొట్టివేయకుండా చేయాలనే కారణంతో ప్రభుత్వం ఈ సంవత్సరం అడవుల వేలం పాటలను రద్దు చేసింది. ఈవిధంగా ఏటా జరిగే 110 కూపుల వేలం ఆగిపోయింది. ఫలితంగా ఈ కట్టెల కొరత ఏర్పడింది. ప్రభుత్వం కట్టెల కొరతను తీర్చడానికి నెత్తిమోపులు తెచ్చుకోండుకు లైసెన్సు లివ్వ పూనుకుంది. కాని దీనివల్ల సమస్య పరిష్కారం అవదు. అడవుల నానుకొని ఉన్న గ్రామాలకు తప్పితే దూరప్రాంతాలవారికి, పట్టణాలవారికి దీనివలన ప్రయోజనం లేదు. అదేవిధంగా వ్యవసాయ పనిముట్ల కొరత కూడా వ్యవసాయాభివృద్ధిని తీర్చలేదు. కొద్దిమంది కంట్రాక్టర్లను అదుపులో పెట్టేందుకు తగు చర్యలు తీసుకోలేక అసలు అడవుల పాటనే ఎత్తివేయడం భావ్యం కాదు. అందుచేత ప్రభుత్వం ఈ కొరతను తీర్చడానికి వెంటనే పూర్తి బాధ్యత వహించాలి" అనివుంది.

ప్రభుత్వ అప్పుల వసూళ్లకై వత్తిడి

కడపతాలూకాలో

కడప, జూన్ 17

కడపతాలూకా డిప్యూటీ తహశీల్దారు రివెన్యూ ఇన్‌స్పెక్టరు వగైరా బృందంతో ఈనెల 8 వ తేదీన బద్వేల గ్రామంలో మరాంజేసి ప్రభుత్వానికి ఇవ్వవలసిన అప్పులు చెల్లించాలని రైతులను నిర్బంధించారు.

రైతులు తాము ఈ సంవత్సరం వ్యవసాయపు ఖర్చులకే డబ్బు లేక చాలా కష్టపడుతున్నామని, ఈసంవత్సరం అప్పులు యివ్వలేమని ప్రాధేయపడి చెప్పినప్పటికి వినిపించుకోకుండా 8 మంది రైతుల ఇండ్లలో యెడ్లను జప్తు చేశారు. గ్రామ రైతుసంఘ కార్యకర్తలు జోక్యం కలుగజేసుకొని, కనీసం ఒక వారం రోజులైనా గడువు యివ్వమని కోరగా అందుకు అంగీకరించి వెళ్ళిపోయారు.

ఫ్లూ వ్యాధి వ్యాప్తి

కాకినాడ, జూన్ 19

తూర్పు గోదావరిజిల్లా కాకినాడలో గత వారం రోజులుగా శీతజ్వరం వ్యాప్తిచెంది 850 మందికి సోకింది. ప్రతి ఇంటిలో ఒకరిద్దరు పడకేశారు. ప్రభుత్వ వైద్య సౌకర్యం లేక రోగులు ఇబ్బంది పడుతున్నారు. వ్యాధి రోజు రోజుకూ పెరుగుతున్నదే కాని తగ్గు ముఖం పట్టలేదు.

ప, గో. జిల్లా తణుకులో కూడా 'ఫ్లూ' వ్యాధి ప్రతి ఇంటిలో ప్రవేశించింది. వ్యాధి రోజు రోజుకూ వ్యాప్తి చెందుతోంది. ఆరోగ్యశాఖ సత్వరం వైద్య సౌకర్యం అందజేయాలని పట్టణ కమ్యూనిస్టు కమిటీ విజ్ఞప్తి చేసింది.

గుంటూరుజిల్లా పరుచూరులో ఇన్‌ఫ్లూయెంజా వ్యాధి 100-150 మందికి సోకింది. సత్వరం వైద్య సౌకర్యం అందజేయాల్సిందిగా స్థానిక పంచాయితీబోర్డు ఆరోగ్యశాఖాధికార్లకు తంతిద్వారా తెలియజేశారు. కాని ప్రభుత్వం ఇంతవరకు ఏవిధమైన సహాయం అందజేయలేదు. చుట్టుపట్ల గ్రామాల్లోకూడా ఈ వ్యాధి వ్యాపిస్తున్నది.

నెల్లూరుజిల్లా కావలిలో గత 15 రోజులనుండి శీతజ్వరం కుమారు చేయుటందికి సోకింది. 521 మందికి మాత్రమే సోకినట్లు అధికార్లు చెపుతున్నారు. ప్రతిఇంటిలో ఒకరిద్దరూ పడకేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టరు లేనందున రోగులు ఎక్కువగా ప్రయివేట్ డాక్టర్లవద్ద చికిత్స పొందవలసి వస్తున్నది. వ్యాధి ఇంతవరకు తగ్గుముఖం పట్టలేదు. అయినా జిల్లా ఆరోగ్యశాఖవారు వ్యాధి నివారణకు ఏమాత్రం శ్రద్ధ తీసుకోవటంలేదు. పంచాయితీబోర్డువారు మాత్రం ఎ. పి. సి. లిళ్ళు అందచేస్తున్నారు.

కావలి తాలూకా బోగోలు గ్రామంలో కూడా యీ వ్యాధి తీవ్రంగా వ్యాపించి 400 మందికి సోకింది. ఈ వ్యాధి చుట్టుప్రక్కల గ్రామాలలో కూడా వ్యాపించింది. చింతలగిరివారి ఖండ్రిక (చెన్నారెడ్డి పాలెం)లో పిల్లలతోసహా మొత్తం 50 మంది పడకేశారు. జక్కేపల్లి గూడూరులో ఈ వ్యాధి 15 మందికి అనంతబొట్లవారి ఖండ్రికలో అయిదుగురికి సోకింది. చిల్లాకారాయణపురం, ఆదికొడ్డిపాలెం గ్రామాలకు కూడా ఈ వ్యాధి వ్యాపించింది. ప్రభుత్వం సత్వరం సంచార వైద్యదళాలను పంపి రోగులకు చికిత్స ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

గూడూరుతాలూకా కోటగ్రామ ఆస్పత్రిలో శీతజ్వర రోగుల సంఖ్య ఈనెల 17వ తేదీలో 500 కు పెరిగింది. ఆస్పత్రిలో సరైన మందులు లేవు కొందరు రైతుల సహాయంతో డాక్టరు మందులు తెప్పించిన ఫలితంగా కొందరికైనా వైద్యచికిత్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అవసరాలకు రుణం

బొంబాయి సమావేశంలో ఆర్థికమంత్రుల చర్చ

న్యూఢిల్లీ, జూన్ 22

ఈ ఆర్థిక సంవత్సరంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతెంత మొత్తం అప్పుగా తీసుకోవలసిందీ, దానిని ఏ షరతులపై ఎలా సేకరించవలసిందీ రేపు బొంబాయిలో జరుగనున్న కేంద్ర, ఆర్థికమంత్రుల సమావేశంలో చర్చిస్తారు.

రిజర్వుబ్యాంకు అధికారులు కూడ ఈ చర్చలలో పాల్గొంటారు.

రాష్ట్ర ప్రభుత్వాల అవసరాలలో పాటు, తనఅవసరాలకుకూడా కేంద్ర ప్రభుత్వమే రుణం సేకరించాలా, లేక కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు వేరు వేరుగా తమ అవసరాలకు తగ్గట్టు రుణాలు సేకరించాలా, అలా అయితే ఎప్పుడు సేకరించాలి అనే సమస్యలపై ఈ సమావేశంలో నిర్ణయాలు చేస్తారు.

ఈ సంవత్సరం బడ్జెట్‌పై జారీ చేసిన శ్వేతపత్రాన్నిబట్టి కేంద్ర ప్రభుత్వం ప్రజలవద్ద కనీసం మారుతోట్ల రూపాయలైనా అప్పుగా తీసుకోవలసి వస్తుంది. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు ఎంతెంత మొత్తాలు అవసరమో ప్రస్తుతం తెలియదు. రాష్ట్రాల ఆర్థిక మంత్రులు మార్కెట్‌నుండి క్షేమకు కావలసిన అప్పు మొత్తాలను రేపటి సమావేశంలో సూచిస్తారు.

గతసంవత్సరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ సుమారు 214 కోట్ల రూపాయలు అప్పుతీసుకోగా, ఇందులో కేంద్రం 150 కోట్లు, రాష్ట్రాలు 64 కోట్లు అప్పుతీసుకోగా, కావలసిన దానికంటె రు 17 కోట్ల 80 లక్షల రూపాయలు అదనంగా అప్పు ఇవ్వబడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కలిపి 226 కోట్ల 26 లక్షల రూపాయల మొత్తాన్ని స్వీకరించాయి.

కేంద్ర ప్రభుత్వం నూటికి 3-4-0 వడ్డీ ఇవ్వడానికి, 3-12-0 వరకు వడ్డీ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వాలన్నీ రు 4-0-0 ల చొప్పున వడ్డీ భరించాయి.

మార్కెట్ తీరుబడ్డుకుకటకట

ఈ రుణాలు సేకరించి నప్పటినుండి మార్కెట్‌లో డబ్బుకు కటకటగా వుంది, దేశంలో సర్వత్రా వడ్డీరేట్లు పెరిగిపోయాయి. అందువల్ల ప్రభుత్వం తీసుకొనే అప్పులకు వడ్డీ గత సంవత్సరంకంటె ఎక్కువగా వుండగలదని భావించబడుతున్నది.

ఇటీవల జాతీయ అభివృద్ధి కౌన్సిల్ సమావేశంలో కొందరు ముఖ్యమంత్రులు ప్రజలవద్ద రుణ సేకరణ సమస్యపై వెలిబుచ్చిన అభిప్రాయాలను రేపటి సమావేశంలో పరిశీలిస్తారు. తన అవసరాలకు, రాష్ట్రాల అవసరాలకు కావలసిన మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే సేకరించి, వివిధరాష్ట్రాల మధ్య ఆ మొత్తాన్ని పంపిణీచేయాలని కొందరు ముఖ్యమంత్రులు ఆ సమావేశంలో సూచించారు.

కేరళ ఆర్థిక విధానం

(1 వ పేజీ తరువాయి)

పరిశ్రమలలోను ఉమ్మడి కలహ సంఘాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు కూడా పాత్ర ఒసగాలని యజమానులకు ప్రభుత్వం సిఫారసు చేస్తుంది.

"పరిశ్రమల నిర్వహణలో కార్మికులకుకూడా తగుపాత్ర వుంటే, ఉత్పత్తి నిరాఘాటంగా సాగిపోటానికి దోహదమిస్తుందని ప్రభుత్వం నమ్ముతోంది. ప్రభుత్వ పరిశ్రమల నిర్వహణలో కార్మికులకుకూడా అవకాశ మివ్వటం ద్వారా, పెట్టుబడిదారులకు ప్రభుత్వం మార్గదర్శక మవుతుంది.

కేరళరాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన ముడిసరుకులు, అపారంగా వున్నాయి. అలాగే రాష్ట్రంలో చదువుకొన్నవారు అధికంగా వున్నందువల్ల సాంకేతిక నిపుణులు కొరత కూడా లేదని" ఆ ప్రకటనలో ఉదహరించారు.

దేశంయొక్క ఆర్థిక కార్యకలాపాలలో యజమానుల పాత్ర, కార్మికుల పాత్ర పరస్పర విరుద్ధమైనవిగా ప్రభుత్వం పరిగణించటంలేదు. కార్మికులకు తృప్తిదాయకమైన జీవిత పరిస్థితులు కల్పిస్తే, పెట్టుబడిదారుల ప్రయోజనాలకు, సమాజంలోని ఇతరవర్గాల ప్రయోజనాలకు లాభదాయకం కాగలదని ప్రభుత్వం నమ్ముతోంది.

కేరళరాష్ట్రాన్ని పారిశ్రామికంగాను, వ్యాపారపరంగాను ఉన్నతస్థితికి తీసుకుపోవటంలో రాష్ట్రంలోనిఅన్నివర్గాలప్రజలుప్రభుత్వంతో సహకరించాలని ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

అణ్వస్త్ర నిషేధ మహాసభ

శ్రీ రాధాకృష్ణ హాజరుకాపచ్చు

న్యూఢిల్లీ, జూన్ 21

అణ్వస్త్రాల నిషేధానికై, జపాన్‌లో ఆగస్టులో జరగనున్న మూడవ 'అంతర్జాతీయ మహాసభకు భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ హాజరుకాలేరని తెలుస్తోంది. ఈ మహాసభకు హాజరైన తర్వాత, డాక్టర్ రాధాకృష్ణ చైనా సందర్శిస్తారు. (ఎ. పి. ఎ.)

ఫ్రెంచి పోలీసులచే 'లా హ్యూమనైట్' పత్రికల జప్తు

పారిస్, జూన్ 22

పారిస్‌లో ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ దినపత్రిక 'లా హ్యూమనైట్' ప్రతులను పోలీసులు నేడు జప్తుచేశారు. పత్రిక కార్యాలయం మీద దాడిచేసి, అక్కడి ప్రతులను కూడా స్వాధీనం చేసుకున్నారు.

అల్జీరియా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి ఫ్రెంచి పార్టీ ప్రధాన కార్యదర్శి మారిస్ థోరేకి రాసిన జాబును నేటి 'లా హ్యూమనైట్' సంచికలో ప్రచురించారు. ఫ్రెంచి ప్రభుత్వం అల్జీరియా కమ్యూనిస్టుపార్టీని బహిష్కరించింది.

రూపు అల్జీరియాలోని మెలోజా, బాస్బా అనే గ్రామాల్లో ఫ్రెంచి సైనికులు ఒక్కరోజున మూడువందల మంది పురుషులను స్త్రీలను మూకుమ్మడిగా హత్య చేశారు. ఈదారుణ ఘటనను పేర్కొని, దానిని గురించి అంతర్జాతీయ దర్యాప్తు జరిపించవలసిందని డిమాండు చేయవలసిందిగా అల్జీరియా పార్టీ వాయకుడు ఈలేఖలో ఫ్రెంచిప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తన సైనికులచేత చేయించిన ఈ హత్యాకాండను ఫ్రెంచి ప్రభుత్వం అల్జీరియా జాతీయవాదులకు అంటగట్టి ప్రచారం సాగించిన విషయం పాఠకులకు తెలిసినదే.

హంగరీలో ప్రదర్శనం

వియన్నా, జూన్ 22

హంగరీలో జరిగిన విప్లవ ప్రతిఘాతాన్ని విపులంగా వర్ణించే ప్రదర్శనాన్ని నేడిక్కడ హంగరీ పౌరులు అధ్యక్షుడు సంగార్‌లో నాయకత్వంలో ప్రారంభించారు. ఆయన ఆ సందర్భంలో మాట్లాడుతూ ఇలా అన్నారు:

"అమెరికన్ సామ్రాజ్యవాదుల నాయకత్వాన అంతర్జాతీయ అభివృద్ధి నిరోధకులు, హంగరీపై విరాస విచారణసంఘం తయారుచేసిన నివేదికను ఉపయోగించి, కొత్తగా కవ్వింపులు చేయడానికి, ఉద్రిక్తతను పెంచడానికి పూనుకొంటున్నారు."

ఈప్రదర్శనంలో పాలుగు భాగాలుంటాయి:

1. ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం సోషలిస్టు నిర్మాణ విజయం.
2. విప్లవ ప్రతిఘాత చరిత్ర.
3. విప్లవ ప్రతీఘాతంలో సామ్రాజ్యవాదుల పాత్రను వర్ణించే చిత్రాలు.
4. విప్లవ ప్రతిఘాతం అణచివేతను, కాదార్ ప్రభుత్వ నిర్మాణాన్ని, శాంతియుత కార్యకలాపాల పునరుద్ధరణను చూపే చిత్రాలు.

ఆదర్శప్రాయులైన మంత్రివరేణ్యులు!

ప్రజాధనాన్ని ధారాళంగా ఖర్చుపెట్టగల దిట్టలు

న్యూఢిల్లీ, జూన్ 22

కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యనే ప్రారంభించిన పొదుపు ఉద్యమం ఆచరణలో సఫలం కాగలదా అన్న అనుమానాన్ని ఇక్కడి రాజకీయవర్గాలవారు వెలిబుచ్చుతున్నారు. ఒకానొక కేంద్ర మంత్రిగారింట్లో ఈ మధ్యనే ఒక వెలలో 1200 రూపాయల విద్యుచ్ఛక్తిని ధారాళంగా కాల్చివేసిన ఉదంతాన్ని ఈ సందర్భంలో వారు ఉదహరిస్తున్నారు.

అలాగే ఆంధ్ర విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావుగారు అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశంలో పాల్గొనేందుకు ఢిల్లీకి వస్తూ, రైలు టికెట్టును రిజర్వు చేయించుకునేందుకు టెలిగ్రామ్ పంపించి, ప్రభుత్వ ఖజానా నుంచి 14-8-0 ఖర్చుపెట్టించిన ఉదంతాన్ని కూడా వారు ప్రస్తావిస్తున్నారు. (వి. పి. ఎ)

ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఛాన్సలర్‌గా శ్రీ పట్టాభి రామారావు నియామకం

హైద్రాబాద్, జూన్ 22

ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఛాన్సలర్‌గా విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావుగారిని ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ త్రివేదీ ఈరోజు నియమించారు. (వి. వి.)

శ్రీ చావన్ మంకుపట్టు

ప్రజలంతా కాదన్నా ద్విభాషారాష్ట్రాన్ని కొనసాగించాలని నిర్ణయం

బొంబాయి, జూన్ 22

ద్విభాషారాష్ట్రాన్ని కొంతకాలం పాటుసాగించి చూడాలనే బొంబాయి ప్రభుత్వం నిశ్చయించిందని, ముఖ్యమంత్రి శ్రీ చావన్ నేడు శాసనసభలో తెలియజేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని బలపర్చాలని ఆయన ప్రతిపక్ష పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

"దీని అర్థం మేము సంయుక్త మహారాష్ట్రానికి, మహా గుజరాత్‌కి విరోధులు మని కాదు" అని శ్రీ చావన్ అన్నారు. అయితే ఏక భాషా రాష్ట్రాలు స్థాపించడం వల్ల ప్రజలకు అదనపు లాభాలు ఒనగూరుతాయని తాను అంగీకరించజాలనన్నారు.

గవర్నర్ ప్రసంగంపై జరిగిన చర్చకు శ్రీ చావన్ సమాధానం చెబుతూ పైవిధంగాఅన్నారు.అంతకు ముందు సంయుక్త మహారాష్ట్రసమితి, మహాగుజరాత్ జనతా పరిషత్తు సభ్యులు మాట్లాడుతూ, గవర్నర్ ప్రసంగం, ద్విభాషారాష్ట్ర సమస్యను ప్రస్తావించనందుకు విమర్శించారు. పాలకపార్టీ వాదిస్తున్నట్టు ద్విభాషా రాష్ట్ర సమస్య ఇంతటితో ముగిసిపోయినట్లుకాదని, సమితి నాయకుడు శ్రీ ఎస్. ఎం. జోషీ అన్నారు. ప్రజలంతా రాష్ట్రాభివృద్ధిగురించి ఆలోచిస్తున్నారని, సభవారికి కూడా దానిని గురించి చర్చించే అవకాశం ఇవ్వాలని అన్నారు.

శ్రీ చావన్ ఇందుకు జవాబు చెబుతూ, గవర్నర్ తన ప్రసంగంలో ద్విభాషా రాష్ట్ర సమస్యను ప్రస్తావించలేదంటే, ప్రభుత్వం ద్విభాషా రాష్ట్రాన్ని కొనసాగించి చూడాలని నిశ్చయించినందువల్లనే నన్నారు.

గవర్నర్ ప్రసంగంపై అభినందన తీర్మానాన్ని సభవారు మూజువాణీ ఓటుతో ఆమోదించారు.

మైసూరు అమ్మకం పన్ను బిల్లుపై చర్చ

బెంగుళూరు, జూన్ 22

ఇన్‌ఫ్లయింజా వల్ల మైసూరు శాసనసభ జూలై 12 వ తేదీకి వాయిదాపడింది.

అంతకుముందు ఎక్కువ చర్చ జరపకుండానే మోటారు స్పిరిట్ అమ్మకం పన్ను బిల్లును ఆమోదించారు. ఈ బిల్లుప్రకారం రాష్ట్రంలో మోటారు స్పిరిట్ తొలి అమ్మకంపై పన్ను విధించబడుతుంది. పెట్రోలుపై ప్రతి గ్యాలన్‌కు 37 నయా పైసలు, ఇతర స్పిరిట్‌పై గ్యాలన్‌కు 18 నయా పైసలు పన్ను పడుతుంది.

అమ్మకం పన్ను బిల్లుపై క్లాజువారీ చర్చసాగింది. ఈ బిల్లును సరిగా తయారు చేయలేదనే కారణంతో ప్రతిపక్ష సభ్యులు కొందరు బిల్లును వ్యతిరేకించారు. మరికొందరు పరోక్ష పన్నులే వ్యతిరేకిస్తూ మాట్లాడారు. బీడీలు, బీడీల తయారీకి పనికివచ్చే ఆకులు, కొబ్బరికాయలు, కొబ్బరి, ఉల్లిపాయలు, మిరపకాయలను ఈ బిల్లునుండి మినహాయించాలని మరికొందరు కోరారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎం. సి. నరసింహన్ మాట్లాడుతూ అమ్మకం పన్ను ప్రజలను చాలా పీడిస్తుందన్నారు. మద్యనిషేధమే ఈ పన్నుకు కారణమైందన్నారు. అందువల్ల మద్యనిషేధాన్ని రద్దు పరచితే అమ్మకం పన్ను అవసరమే లేకుండా పోతుందన్నారు.

స్వతంత్ర సభ్యుడు శ్రీ వి. ఎస్. పాటిల్ మాట్లాడుతూ ప్రజాస్వామిక ప్రభుత్వం పరోక్ష పన్నులను విధించకూడదన్నారు. అమ్మకం పన్ను ప్రజల రక్తాన్ని, ముఖ్యంగా పేదల రక్తాన్ని పీడ చప్పుడూ లేకుండానే పీల్చివేస్తుందన్నారు. దేశ శ్రేయస్సు దృష్ట్యా ఈ పద్ధతిని విరమించుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

అమెరికాచర్య కొరియా శాంతికి భంగకరం

ఉత్తర కొరియా ప్రధాని కిమ్-ఇర్-సెన్ ఖండన

హాంకాంగ్, జూన్ 22

దక్షిణ కొరియాలోని తమ సేనలకు అధునాతన ఆయుధాలను సమకూర్చి చేయడానికి అమెరికా ప్రభుత్వం నిర్ణయించుకోవడం "కొరియా యుద్ధ విరమణ ఒడంబడికకు భంగకరమని కొరియా (ప్రజాధిపత్య (ఉత్తర కొరియా) ప్రధాని కిమ్‌ఇర్‌సెన్ గత రాత్రి ఒక సభలో ప్రసంగిస్తూ ఖండించారు. ఈ ప్రసంగాన్ని నవచైనా వార్తాసంస్థ ప్రచురించింది.

కొరియా సమస్యపట్ల ఆసక్తిగల దేశాల సమావేశాన్ని సాధ్యమైనంత త్వరలో జరపించాలని కిమ్-ఇర్-సెన్ సూచించారు.

సోవియట్‌నుండి వచ్చిన ఒక ప్రతినిధివర్గం గౌరవార్థం జరిగిన సభలో ప్రసంగిస్తూ కిమ్‌ఇర్‌సెన్ ఈ విమర్శనను చేశారు.

కొరియాలో ఉన్న విదేశీసేనలన్నీ వైదొలగిపోవాలనీ, కొరియా ఏకీకరణ సమస్యను కొరియా ప్రజలకే విడిచిపెట్టాలనీ ఆయన అన్నారు.

దక్షిణ కొరియాలో సైనికసన్నాహాలు

సియోల్, జూన్ 22

దక్షిణ కొరియాలో సెలవు లిచ్చిన సైనికుల కందరికీ సెలవులను రద్దుచేసి, వారి నందరినీ సమీకరిస్తూ ఒక అత్యవసర ఉత్తరువును జారీచేశారు. ఈ విషయాన్నిదక్షిణ కొరియా రక్షణశాఖ మంత్రి ప్రకటించాడు.

ఈ చర్యను సమర్థించుకోడానికి ఉత్తరకొరియాలో సైనికదళాలను సరిహద్దువద్దకు తరలిస్తున్నారనే ప్రచారాన్ని ముందుగానే ప్రారంభించారు. ఏదైనా అవసరంవస్తే సిద్ధంగా ఉండేందుకు మాత్రమే తమ ఉత్తరువును ఉద్దేశించామని దక్షిణ కొరియామంత్రి అన్నాడు. సింగ్మన్ రీతో ఆలోచించే ఈ ఉత్తర్వులను జారీచేశామన్నాడు.

యుద్ధ విరమణ పూర్తిగా రద్దుకావాలని దక్షిణ కొరియా వాదన

దక్షిణ కొరియాలోని సేనలకు అధునాతన యుద్ధ పరికరాలను అమర్చేందుకు అమెరికా ప్రభుత్వం నిర్ణయించుకున్నందుకు దక్షిణ కొరియా ప్రభుత్వం పరమానందం ప్రకటించింది. అసలు యుద్ధ విరమణ ఒడంబడికే పూర్తిగా రద్దుచేయవలసి ఉన్నదనీ, నేడు అమెరికా తీసుకున్న నిర్ణయం త్వరలోనే అందుకు దారితీయగలదని ఆశిస్తున్నామనీ దక్షిణ కొరియా ప్రభుత్వ ప్రతినిధి ఒకరన్నారు.

తమ నిర్ణయానికి ఉత్తర కొరియావారు ఆక్షేపణ తెలిపితే తాము లెక్క చేయమనీ, తమ సేనలకు ఆధునిక యుద్ధ పరికరాలను చేకూర్చే కార్యక్రమాన్ని వెంటనే అమలు జరుపుతామనీ అమెరికా సేనాధిపతి తెలిపాడు.

ఉత్తర కొరియావారు తమ సైనికుల సంఖ్యను బాగా పెంచుకున్నారని ఆరోపిస్తూ అందుకు తగినట్లుగా దక్షిణకొరియా సైనికుల సంఖ్యను పెంచడానికికూడా తాము నిశ్చయించుకున్నామని ఆయన అన్నారు. ఇందుకు ఎంతకాలం పడుతుందో తాను చెప్పలేనన్నాడు.

జోర్డాన్, ఇరాక్ రాజుల మంతనాలు

బాగ్దాద్, జూన్ 22

జోర్డాన్‌రాజు హుస్సేన్ నేడు విమానంలో ఇరాక్ రాజధాని బాగ్దాద్ వచ్చారు. ఇరాక్ రాజు ఫైజల్ ఆయనకు స్వాగతమిచ్చారు.

ఉభయదేశాలమధ్య ఆర్థికాది రంగాలలో సహకారంగురించి సంభాషణలు సాగించేందుకు హుస్సేన్‌రాజు వచ్చారని తెలుస్తోంది.

గూఢచారులకు శిక్షలు

కైరో, జూన్ 22

సూయజ్ కాలువను ఈజిప్టు ప్రభుత్వం జాతీయం చేసిన రోజుల్లో అరెస్టయిన బ్రిటిష్ గూఢచారులపై విచారణను పూర్తిచేసి నేడు శిక్షలు విధించారు.

జేమ్స్ జార్జికి పదేళ్ళు, జేమ్స్ స్విన్బర్న్‌కిఅయిదేళ్లుశిక్షలువిధించారు.

అరెస్టు కాకముందే దేశంవదలిపోయిన అలెగ్జాండర్ రేవాన్స్ అనే గూఢచారికి పదేళ్లు శిక్షవేశారు.

మరొక అయిదుగురిని నిర్దోషులని చెప్పి విడుదల చేశారు.

ఈ బ్రిటిష్ గూఢచారులకు సహాయం చేసినందుకు అరెస్టయిన ఈజిప్టు పౌరులలో కాప్టన్ అమీన్ మహమ్మద్ అనే నావికోద్యోగికి యావజ్జీవ కారాగారశిక్షా, రెండువేల పౌనులు జరిమానా విధించారు. సాలెహుడిన్ బెడియర్ అనే అతనికికూడా ఇదే శిక్ష విధించారు.

వాణిజ్యమండలుల విలీనీకరణ

పారిశ్రామిక వేత్తలకు శ్రీ మొరార్జీ దేశాయ్ సలహా

కలకత్తా, జూన్ 22

వాణిజ్య మండలులు ఒకే సంస్థగా విలీనం కావడం మంచిదని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడిక్కడ సలహా ఇచ్చారు.

భారత వాణిజ్యమండలి ప్రతినిధుల సమావేశంలో ఆయన ఉపన్యసిస్తూ, వారు ఒకే సంస్థగా ఏర్పడితే ఇతోధికంగా బలంచేకూర్చుకోగలరన్నారు. పారిశ్రామిక వేత్తలలో విచ్ఛిన్నకర ధోరణులు వుండటం శోచనీయమన్నారు. ఒంటెత్తుపోకడ దేశానికి కీడు కలిగిస్తుందని హెచ్చరించారు.

రాష్ట్ర వాణిజ్య కార్పొరేషన్ విషయమై ప్రస్తావించి వాణిజ్యానికి తోడ్పడటం ఈ సంస్థ ఆశయమన్నారు. పెద్ద వ్యాపారాన్ని నడపడం చిన్న సంస్థలకు సాధ్యం కాదన్నారు. ఎగుమతి, దిగుమతి వ్యాపారం చేసేవారికి ఈ కార్పొరేషన్‌వల్ల నష్టం కలుగదన్నారు.

పారిశ్రామిక వేత్తలు ఈ సంస్థను బాగా వినియోగించుకొని, తమ వ్యాపారాన్ని విస్తరింపజేసుకోవాలని సలహా ఇచ్చారు. వ్యాపార, వాణిజ్యానికి ఒక శిక్షణ సంస్థను ఏర్పాటు చేయడం అవసరమని సూచించారు. ఇందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకువస్తే ప్రభుత్వం సహకరిస్తుందన్నారు.

హంగరీ సమస్యపై నెహ్రూ అభిప్రాయాలు

ఆస్లో, జూన్ 22

హంగరీ సమస్య ప్రధానంగా హంగరీ ప్రజలకు సంబంధించినది. హంగరీ ప్రజలకు సహాయపడాలనే ఉద్దేశ్యంతోనే, ఆ సమస్యను పరిశీలించాలి. అంతర్జాతీయ జాదంలో హంగరీని పావుగా చేయరాదు అని ప్రధాని నెహ్రూ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో విలేఖరుల ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

"ఏ దేశంలోగాని విదేశ సేనలు వుండరాదని మేము అభిప్రాయపడతాం. హంగరీగాక, ఇతర దేశాలకు కూడా ఇది వర్తిస్తుంది" అని నెహ్రూ చెప్పారు.

"హంగరీలో జేసిన తిరుగుబాటు, జాతీయ తిరుగుబాటు అని మేము భావిస్తున్నాం. అందులో మరికొన్ని అంశాలుకూడా వుండవచ్చు. కాని ప్రధానంగా అది జాతీయఉద్రేకాలకు ప్రతిబింబ మనడంలో సందేహంలేదు.

"అతిరుగుబాటును అణచివేశారు అనివయంలోకూడా సందేహంలేదు.

"ఇటీవలి కాలంలో ఇది చాల విషాదకరమైన ఘటన".

"రష్యా చర్యలను ఖండించడానికి మీరు కారణమైన ప్రధానిమంత్రుల సమావేశంలో ప్రతిపాదన చేస్తారని డెయిలీమెయిల్ పత్రిక ప్రచురించింది. అందులో నిజంవుందా" అని ఒక విలేఖరి ప్రశ్నించాడు.

"హంగరీ నివేదిక సంగ్రహపాఠాన్ని గతరాత్రి నేను చూచాను. అవివయం గురించి కాస్త్రీ మంత్రులలో కూడా మాట్లాడలేదు. కాని డెయిలీ మెయిల్ పత్రిక ఈ తప్పుడు వార్తను ప్రకటించింది. ఏ వార్తకైనా కాస్త ఆధారం వుండాలి. దీనికి అది కూడా లేదు. ఈ పత్రిక ఊహాశక్తికి నేనువిస్మయపోయాను" అని నెహ్రూగారు జవాబు చెప్పారు.

గోవాను గురించి మాట్లాడుతూ, కావాలంటే భారతసైన్యాలు కొద్ది రోజుల్లో గోవాను ఆక్రమించుకోగలవన్నారు. అయితే, బలప్రయోగం చేయాలనే ఉద్దేశం తనకు లేదన్నారు. పోర్చుగల్ కూడా ఫ్రాన్సువలెనే, తన విధానాన్ని మార్చుకోగలదని ఆశిస్తున్నానన్నారు.

సిరియా నాయకుల హత్యకు అమెరికా కుట్ర: ప్రముఖ ఈజిప్టు పత్రిక వెల్లడి

కైరో, జూన్ 22

"సిరియాలో కొంతమంది ముఖ్యులను హత్యచేయించి అక్కడి ప్రస్తుత ప్రభుత్వాన్ని పడగొట్టడానికి అమెరికా అధికారులు కుట్రలు సాగిస్తున్నార"ని ప్రముఖ ఈజిప్టు పత్రిక 'అల్‌హాబ్' నేడు వెల్లడి చేసింది.

సిరియా రాజధాని డమాస్కస్‌లోని అమెరికా రాయబార కార్యాలయానికి చెందిన సైనిక ప్రతినిధి ఈ కుట్రలను నడుపుతున్నాడనీ, అమెరికా ప్రభుత్వం దీనికోసం ఇప్పటికే కొన్ని లక్షల డాలర్లను ఖర్చుపెట్టిందనీ ఈ పత్రిక పేర్కొన్నది.

దీనికోసం లెబనాన్‌నుండిపాయుధ ఏజంట్లనూ, ఆయుధాలనూ సిరియాలోకి రవాణాచేశారన్నది. సిరియా సైనికదళాల్లో కల్లోలం రెచ్చగొట్టేందుకు వీరిని ఉపయోగించాలని కుట్రదారుల ఉద్దేశమని తెలిపింది.

అరబ్బు దేశాల్లోని అమెరికా అనుచర దేశాల రాయబార కార్యాలయాలు కూడా ఈ కుట్ర విషయంలో అమెరికాకు సాయం చేస్తున్నాయని 'అల్‌హాబ్' వెల్లడి చేసింది.

త్వరలోనే నాజర్ హంగరీ సందర్శన

వియన్నా, జూన్ 21

అధ్యక్షుడు నాజర్ త్వరలో హంగరీ సందర్శిస్తారని, బుడాపెస్టులో ఈజిప్టు రాయబారి అబ్దుల్ హమీద్ నాఫే జాదే నేడు తెలియజేశారు. హంగరీలో ఒక పత్రికకు ఆయన ఇంటర్వ్యూఇస్తూ అంతర్జాతీయ పరిస్థితి బాగుపడగానే, నాజర్ హంగరీ సందర్శించడం సంభవమన్నారు.

ఇన్‌ఫ్లయింజాను నిరోధించే టీకాలమందును, లండన్ ఆస్పత్రులలో కనిపెట్టినట్లు చెబుతున్నారు.

పశ్చిమాసియా

(1 వ పేజీ తరువాయి)

వాటిని అదుపులోపెట్టడం కష్టమవుతుంది.

పశ్చిమ దేశాలలో భారతదేశం గురించి వార్తలు సరిగా పడుతున్నవా అని నెహ్రూను ప్రశ్నించారు:

"నేనలా అనుకోను. అవి సరిగ్గా వున్నా లేకపోయినా, విపులంగా మాత్రంలేవు. చాలా వార్తలు అముఖ్యమైనవి. ఏనో మహారాజా ఏదో చేశాడని, పాములవాడు ఏదో చేశాడని, వార్తలు వేస్తుంటారు. భారతదేశ ప్రణాళిక, సమస్యలు, చిక్కులు, మున్నగువాటినిగూర్చి ఇతర దేశాల ప్రజలకు తెలియజేసే వార్తలు ప్రచురించాలని కోరుతాం."

భారతదేశానికి రావలసిందిగా నాస్సే ప్రధానిని, విదేశాంగమంత్రిని, ఆహ్వానించినట్లు నెహ్రూ తెలియజేశారు. తమకు నాస్సే ప్రజలు, ప్రభుత్వం ఇచ్చిన ఘన స్వాగతానికి కృతజ్ఞత తెలిబుచ్చారు.

అల్జీరియాలో రక్తపాతం

అల్జీర్స్, జూన్ 22

ఫ్రెంచి సైనికులు, నిన్న పశ్చిమ అల్జీరియాలోజరిగిన ఒక ఘర్షణలో 80 మంది విప్లవకారులను చంపారు. ఘర్షణ జరిగిన ప్రాంతంలో కర్ఫ్యూ అమలు జరిపారు. హోటళ్ళు మున్నగునవి ఒకగంట ముందుగా మూసివేయాలన్నారు.

నూనెపల్లె హరిజనులకు యిండ్ల స్థలాలు

నంద్యాల, జూన్ 22

నంద్యాల మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ షేక్ హుస్సేన్‌గారు ఇలా వ్రాస్తున్నారు:

నంద్యాల తాలూకా నూనెపల్లి గ్రామ హరిజనులు యిండ్లస్థలాలులేక చాలా కాలంగా అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం వారు యిళ్లు కట్టుకున్న స్థలం ఒక పాములవారికు చెందినది. హరిజనులు దరఖాస్తు పెట్టుకొన్న 452,453,457 నెంబరు భూములను మంత్రి సంజీవయ్యగారు స్వయంగా చూసి తగు సహాయం చేస్తామని కూడా వాగ్దానం చేశారు. మున్సిపల్ కమిషనర్‌కు, జిల్లా సంక్షేమ ఉద్యోగిని యితర అధికారులను ఎన్నిసార్లు కలుసుకొని విజ్ఞప్తులు అందజేసినప్పటికీ ఇంతవరకు ఫలితం లేకుండా ఉంది. ఇప్పుడైన అధికారులు తమ అలసత్వంమాని ఈ స్థలాలను మంజూరు చేయడం మంచిది.

పాతాళవరణం

మద్రాసు, జూన్ 22

కడచే 48 గంటలలోను తెలంగాణా, కోస్తా ఆంధ్ర ప్రాంతంలో కొన్నిచోట్ల భారీవర్షాలు పడే సూచనలున్నాయి.

'హంగరీపై బలవంత నివేదిక నిరాయుధీకరణ చర్చలకు విఘాతం కల్గించేది కారాదు'

— రాజాజీ

మద్రాసు, జూన్ 22

హంగరీ ఘటనలపై విరాస ఉపసంఘం తయారుచేసిన నివేదిక ప్రకటనలో తేలిన తుఫానువల్ల నిరాయుధీకరణ సమస్యపై అమెరికన్, రష్యాల మధ్య యిప్పుడిప్పుడే ఏర్పడుతూన్న ఏకాభిప్రాయానికి విఘాతం కల్గరాదని తాను ఆశిస్తున్నట్టు శ్రీ సి. రాజాగోపాలాచారి నేడిక్కడ పి. టి. ఐ. విలేఖరితో ముచ్చటిస్తూ చెప్పారు.

పి. టి. ఐ. విలేఖరికి యిచ్చిన యింటర్వ్యూలో రాజాజీ యింకా యిలా చెప్పారు:

హంగరీ ఘటనలపై విరాస ఉపసంఘం తయారుచేసిన నివేదిక మంచిదే కావచ్చు; లేదా అంత నమ్మదగింది కాకపోనూవచ్చు. ఏది ఏమైనా ఆ నివేదికను సాకుగా తీసుకొని, అశాజనకంగా పరిణమిస్తున్న నిరాయుధీకరణ సంప్రతింపులను భగ్నపరచటానికి ఎవరూ కుట్ర పన్నబోరనే ఆశిద్దాం. పాతచరిత్రయే కానివ్వండి, లేదా ఇటీవల చరిత్రయే కానివ్వండి, మానవజాతి భవిష్యత్తుకు ఎట్టి పరిస్థితులలోను అవరోధంగా తయారు కారాదు. ప్రపంచాన్ని దట్టంగా కమ్ముకొన్న కారు మేఘాలను చీల్చుకొని, ఎట్టిచోటకు ఆశాకిరణాలు గోచరిస్తున్నాయి. పరస్పర అవగాహనకురుస్పర్శని నూతనాధ్యాయం ప్రారంభించాలన్న దీక్ష ఇటు రష్యాకాయకులలోను, అటు అమెరికా నాయకులలోను కానవస్తున్నది.

ఇలాంటి పరిస్థితులలో ఈ విరాస నివేదిక రామాయణంలో పిడకలవేట కాబోదనే ఆశిద్దాం. ప్రచ్ఛన్న యుద్ధంద్వారా స్వార్థాన్ని ఈడేర్చుకోజూసే శక్తులు కూడా కొన్ని లేకపోలేదు. అలాంటివారికికూడా జ్ఞానోదయం అగుగాక! అని రాజాజీ అన్నారు.

ఇరాక్, జోర్డాన్ రాజుల చర్చలు

బాగ్దాద్, జూన్ 22

ఇరాక్‌రాజు ఫైజల్, జోర్డాన్ రాజు హుస్సేన్ ఆ దేశాల ప్రముఖ మంత్రులు నేడిక్కడ చర్చలుప్రారంభించారు. జోర్డాన్‌కి అవసరమయ్యే ఆర్థిక సహాయాన్ని గురించి, ఇతర సమస్యలను గురించి వీరు చర్చలు జరిపినట్లు తెలుస్తోంది.

జోర్డాన్‌లో పారిశ్రామిక, కళాసాంకేతిక ప్రాజెక్టులను అమలుజరపడం కోసం అవసరమయ్యే సహాయం గురించి జోర్డాన్ ప్రధాని ఇబ్రహీం హాషెం, ఇతర మంత్రులు వివరించారట.



సంపాదకవర్గం: మద్దుకూరి చంద్రశేఖరరావు (అధ్యక్షుడు